నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 11 | సంచిక: 487 | మంగళవారం, 01 అక్టోబర్, 2024 | పేజీలు - 8 | వెల : 3/-






## 2047లో వికసిత్ భారత్‌ను ఖర్గే కళ్లారా చూడాలి

- కాంగ్రెస్ అధ్యక్షుడిపై అమిత్ షా నిప్పులు..
- 'కశ్మీర్‌లో ఖర్గే చేసిన వ్యాఖ్యలు విద్వేషంతో కూడుకున్నవి
- ఖర్గే హుందాతనంగా వ్యవహరిస్తారని భావించా. ఆయన ఇతర కాంగ్రెస్ నేతల మాదిరిగా మాట్లాడారు.
- ఆ పార్టీ నేతలకు మోదీ గురించి ఆలోచించడం తప్ప మరో ఆలోచన లేదు

## మతాన్ని, రాజకీయాలను కలపవద్దు

- కనీసం దేవుళ్లనైనా రాజకీయాలకు దూరం పెట్టండి
- తిరుమల లడ్డూ కల్తీపై పిటిషన్లు... సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- తిరుమల లడ్డూ తయారీలో జంతు నెయ్యిని వాడినట్లు వస్తున్న ఆరోపణలపై సమగ్రమైన రీతిలో ఆధారాలు లేవు
- తిరుమల లడ్డూ వివాదంపై దాఖలైన పిటీషన్లపై ఇవాళ సుప్రీంకోర్టు విచారణ
- అలాంటి సందర్భంలో సీఎం చంద్రబాబు ఎలా పబ్లిక్‌గా ప్రకటన చేశారు
- తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడారన్న సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వ హయాంలోనే ఇదంతా జరిగిందని ఆరోపణ
- సుప్రీంకోర్టును ఆశ్రయించిన వైవీ సుబ్బారెడ్డి తదితరులు







## మూసీ ప్రాజెక్ట్ పెద్ద స్కామ్

- కూల్చివేతలే ఇందిరమ్మ రాజ్యమా..?
- కాంగ్రెస్ సర్కారును నిలదీసిన కేటీఆర్
- మేం మొత్తం దేశంలో ఉండే అన్ని ప్రాజెక్టుల వివరాలు తెప్పించాం
- నామామీ గంగే డీపీఆర్, ప్రాజెక్ట్ వివరాలు.. ప్రాజెక్టు పూర్వపరాలు తెప్పించాం.
- జీహెచ్‌ఎంసీ ఆఫీస్ కూడా నాలాపైనే ఉన్నది
- మరి ఇతరులకు సుద్దులు చెప్పే ముందు నీకాడికేలి మొదలిపెట్టాలి కదా
- 'మంత్రులు వచ్చి మూసీ గొప్పదనం ఎందుకు చెప్పడం లేదు. మూసీ ఎంత జనరంజక ప్రాజెక్టు.. అద్భుతమైన ప్రాజెక్టో..

హైదరాబాద్

కూల్చివేతలే ఇందిరమ్మ రాజ్యమా? అంటూ కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల తారకరామారావు ధ్వజమెత్తారు. హైడ్రా కూల్చివేతలు, మూసి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇందిరమ్మ రాజ్యం అన్నరు. - మిగతా3లో

## రుణమాఫీ కానివారికి గుడ్‌న్యూస్

- రేషన్ కార్డులేని రైతుల రుణమాఫీకి లైన్ క్లియర్
- గ్రామాల వారీగా రేషన్ కార్డులేని రైతు కుటుంబాల నిర్ధారణ పూర్తి
- రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షలకుపైగా రేషన్ కార్డు లేక రుణమాఫీ కానీ రైతులున్నట్లు ప్రభుత్వం గుర్తింపు
- కేవలం రూ. 2 లక్షల లోపు ఉన్నవారికే రుణమాఫీ సాయం అందినట్లు సమాచారం



హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దోహదపడిన అంశాల్లో రైతు రుణమాఫీ ప్రధానమైనది. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రైతు రుణమాఫీ హామీని నెరవేర్చేందుకు కృషి చేశారు. మూడు విడతల్లో రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసింది. మొదటి విడతలో లక్ష, రెండో విడతలో లక్షన్నర, మూడో విడుతలో రెండు లక్షల మేర రుణమాఫీ చేసింది. అయితే కొన్ని కారణాల వల్ల కొంత మంది రైతులకు రుణమాఫీ జరగలేదు. ఆధార్ కార్డులు, బ్యాంకు పాస్‌బుక్‌లలో పేర్లు తప్పు కారణంగా కొందరు రైతులకు రుణమాఫీ కాలేదు. రేషన్ కార్డు ఉన్న వారికి రుణమాఫీ అవుతుందని రుణమాఫీలో ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల్లో ఉంది. దీంతో రేషన్ కార్డులు లేని కారణంగా మరికొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదు. ఈ క్రమంలో రుణమాఫీ కానీ రైతులకు సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డులేని రైతుల రుణమాఫీకి లైన్ క్లియర్ అయ్యింది. దీనిపై క్షేత్ర స్థాయిలో లెక్కలను సర్కారు బయటకు తీసింది. గ్రామాల వారీగా రేషన్ కార్డులేని రైతు కుటుంబాల నిర్ధారణ



## హర్యానా, జమ్మూకశ్మీర్‌లో అధికారం కాంగ్రెస్‌దే

- పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ జైరామ్ రమేష్
- "హర్యానాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం
- రైతులకు అన్యాయం జరిగింది. రెజ్లర్లపై వివక్ష నడుస్తోంది
- హర్యానాలో కాంగ్రెస్ పార్టీ నినాదం ఇదే"
- జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ

## దసరా లోపు కొత్త ఉపాధ్యాయులు

- తమ ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యతను ఇస్తోంది
- గ్రూప్ వన్‌పై కీలక ప్రకటన చేసిన సీఎం రేవంత్‌రెడ్డి
- దసరా లోపు 11 వేల మందికి ఉపాధ్యాయ నియామక పత్రాలు అందిస్తాం
- బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో 7,857 పోస్టులను మాత్రమే భర్తీ చేసింది
- కాంగ్రెస్ 30 రోజుల్లోనే 30 వేల ఉద్యోగ నియామక పత్రాలను అందించిందని వెల్లడి
- తక్కువ సమయంలో డీఎస్సీ ఫలితాలు ఇచ్చామన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్

టెట్ తర్వాతనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. త్వరలోనే గ్రూప్ వన్ ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించారు. ఈరోజు రాష్ట్ర సచివాలయంలో డీఎస్సీ ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ఉదయం 11 గంటలకు విడుదల చేశారు. నిరుద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ... విద్యాశాఖ అధికారులు అతి తక్కువ సమయంలో ఉద్యోగాల భర్తీకి కృషి చేశారని అన్నారు. వారికి అభినందనలు తెలిపారు. 26ఆప్షన్ కింద డీఎస్సీ నిర్వహించామని వివరించారు. 1:3ప్రాతిపాదికన ఫలితాల ప్రకటించిన తర్వాత సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని తెలిపారు. దసరా లోపే 9అక్టోబర్ నాడు ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒకే ఒక్క నోటిఫికేషన్ వేసిందని మండిపడ్డారు.మాజీ సీఎం కేసీఆర్ కేవలం 7, 857 టీచర్లను మాత్రమే నియమించారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరి వల్ల .



## హైడ్రా అంటే కూల్చివేతలే కాదు

- పేదల నివాసాల జోలికి వెళ్లదు..
- మూసీ నది సర్వేల వ్యవహారంపై హైడ్రా కీలక ప్రకటన
- మూసీ నదికి ఇరువైపులా సర్వేలతో హైడ్రాకు సంబంధం లేదు
- అక్కడి నివాసితులను హైడ్రా తరలించడం లేదు
- మూసీ సుందరీకరణ ప్రత్యేక ప్రాజెక్టు
- దీనిని మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చేపడుతోంది

హైదరాబాద్

మూసీ సుందరీకరణలో భాగంగా నది పరీవాహక ప్రాంతాల్లో ఉన్న నివాసాలను కూల్చివేయాలని సర్కారు నిర్ణయించడం, ఆ ఇళ్లకు మార్కింగ్ చేస్తుండటంతో బాధితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. మూసీ నదికి .

# కలెక్టర్ కు పొల్యూషన్ అధికారులకు పిర్యాదు చేసిన స్పందన లేదు...

**– ఏంఎస్ అగర్వాల్ పరిశ్రమ ఎదుట గ్రామస్తుల ధర్నా...**




మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : ప్రాణాలు హరించే పరిశ్రమ నుండి మాకు ఎప్పటికీ విముక్తి లభించదని ప్రతిరోజు నిత్యం వాయు శబ్ద కలుష్యాలతో ప్రాణాలు గుప్పేట్లో పెట్టుకొని బ్రతుకుతున్నమని పలు మార్లు కలెక్టర్ లు పొల్యూషన్ బోర్డు అధికారులకు పలుమార్లు పిర్యాదు చేసిన పట్టించుకునే నాథుడే కరువయ్యాడు అని మనోహరబాద్ మండల పరిధిలోని రంగాయపల్లి గ్రామస్తులు ఎంఎస్ అగర్వాల్ ముందు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగి ధర్నా నిర్వహించారు. నిత్యం రాత్రి సమయాలలో భారీ శబ్దాలకు నిద్ర పట్టట్లేదు అని తెలిపారు.కాలుష్యం తో వెదజల్లే పొగతో గ్రామం లో చిన్నారులు వృద్ధులు శ్వాస కోశ వ్యాధులతో బాధపడుతున్నారు అని అన్నారు.భారీ వాహనాల రాకపోకలతో రోడ్లు ధ్వంసం అవుతున్నాయి అని రోడ్లపై మొలాలు ఇనుము పడటంతో వాహనాలు పంచర్ అయి ఇబ్బందులకు గురవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కలెక్టర్ పొల్యూషన్ బోర్డు అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.మొదలు పరిశ్రమ పత్తి కంపనీ అని గ్రామస్తులను మోసం చేసి స్టీల్ పరిశ్రమ ఏర్పాటు చేసి అధికారులు యజమానులు గ్రామస్తులను మోసం చేసి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని కోరారు.లేదంటే గ్రామస్తులతో కలసి కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

## సీపీఎం పార్టీ నర్సాపూర్ డివిజన్ కార్యదర్శిగా కడారి నాగరాజు

**-పార్టీ లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తా.**
**-సిపిఎం డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు.**




నర్సాపూర్, వాస్తవ తెలంగాణ//సిపిఎం పార్టీ ఏరియా మహాసభలు నర్సాపూర్ పట్టణంలోని ఆదివారం యాదవ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించారు. ఈ మహాసభలో నూతన కార్యదర్శిగా ఏకగ్రీవంగా 2వ సారి కడారి నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్టీ నాయకత్వం, కార్యకర్తలు, తనపై నమ్మకంతో డివిజన్ నడిపే బాధ్యతలు అపగించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ పేద ప్రజల, కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని పార్టీ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాంతంలో పార్టీ ఎదుగుదాలకు తానోంతు కృషి చేస్తన్నాని వారన్నారు. డివిజన్ మహాసభలలో కొన్ని తీర్మాణాలు చేశామని ఆ తీర్మాణాలు అమలుకు నిరంతరం పనిచేస్తానని అయన తెలిపారు.

## ఘనంగా జరిగిన సోమన్నగారి లక్ష్మీ జయంతి



నర్సాపూర్, వాస్తవ తెలంగాణ//కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకురాలు సోమన్నగారి లక్ష్మీ జయంతి వేడుకలు సోమవారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకులు సుహాసిని రెడ్డి, రాష్ట్ర నాయకుడు సోమన్నగారి రవీందర్ రెడ్డి లు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ స్వర్గీయ సోమన్నగారి లక్ష్మక్క కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు.నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆమె ఎంతో కృషి చేశారని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని తెలిపారు. రాష్ట్ర నాయకత్వం సోమన్నగారి లక్ష్మక్క సేవలను గుర్తించి రాష్ట్రస్థాయిలో తగు ప్రాధాన్యత కల్పించారని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సైనికురాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశారని అన్నారు.ఆమె చేసిన సేవలను దృష్టిలో పెట్టుకొని ఆమె ఆశయ సాధనలో నడుస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుజాత, మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ , లలిత నర్సింగ్ నాయక్, మండల అధ్యక్షులు మల్లేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , ప్రముఖ సంఘ సేవ అవార్డు గ్రహీత గంగాధర్, రెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్ , మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అజ్మత్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్య తీర్చడానికి ప్రజావాణి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..

**– ప్రజావాణిలో ప్రజల నుండి 87 దరఖాస్తు స్వీకరణ**



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కార స్వభావంపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలతో వచ్చిన ప్రజల పట్ల జవాబుదారీగా ఉండాలని అన్నారు. ప్రజావాణి, ప్రతి సోమవారం అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మండల పర్యటనలో గుర్తించిన సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మన పరిధిలో పరిష్కరించడానికి అవకాశం ఉన్న దరఖాస్తులు పరిష్కారానికి.కాలయాపన చేయొద్దని పేర్కొన్నారు. జిల్లా నలుమూల నుండి భూ సమస్యలు 25, పెన్షన్ -04, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు 19, ఇతర సమస్యలు-39, దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి నియోజకవర్గం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో చింత ప్రభాకర్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం..,.. సంగారెడ్డి నియోజకవర్గానికి చెందినటువంటి 741 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, మరియు మహాలక్ష్మి పథకం ప్రారంభించి లబ్ధిదారులకు ఉత్తర్వులను సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని పీఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు పంపిణీ చేశారు. ప్రతి ప్రతి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మహాలక్ష్మి పథకం వంటి పథకాలను సంగారెడ్డిలో చింతా ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఇలాంటి అప్పుడు సంగారెడ్డి నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలలో సంక్షేమ పథకాల్లోకి సంగారెడ్డి కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సోమవారం సమావేశం అయిన తర్వాత చక్రాలు పంపిణీ చేయడం జరిగినది. ఇలాంటి అప్పుడు చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజల్లో ఎన్నడు లేనటువంటి పథకాలు బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వచ్చినయని ఆయన సభాముఖంగా ప్రజల్లో తెలిపారు ఇలాంటి అప్పుడు ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీని గౌరవించాలని ఆయన విన్నవించుకున్నారు. పథకాలు పెన్షన్ అందుకున్నటువంటి నిరుద్యోగ భృతి షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి పెన్షన్ వంటి పథకాలను అందరూ కేసీఆర్ను జ్ఞాపకం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోటీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గారు లబ్ధిదారులకు అందజేశారు. ముఖ్య కార్యకర్తలు పాల్గొని ఈ యొక్క సమావేశానికి హాజరైనటువంటి అందరికీ అభినందనలు తెలిపారు.

## యోగాసనంలో బంగారు పతకం




వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) సోమవారం భారత యోగాసన, తెలంగాణ యోగాసన అసోసియేషన్ లు సంయుక్తంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి యోగాసన స్పోర్ట్స్ చాంపియన్షిప్ 2024 పోటీలు ఆదివారం నాడు నిజామాబాద్ పట్టణంలో నిర్వహించారు. ఇందులో మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థి కుమ్మరి కార్తీక్ సీనియర్ రిథమిక్ ఫెయిర్ విభాగంలో బంగారు పతకం మరియు ఆర్టిస్టిక్ విభాగంలో వెండి పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. అలాగే వచ్చే నెల కర్ణాటకలోని బెంగళూరు పట్టణం లో జరిగే జాతీయ పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. ఈ సందర్భంగా కళాశాలలో కార్తీక్ ను శాలువతో ఘనంగా సత్కరించారు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కాలేజీ ఇంచార్జ్ గణపతి ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు శరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి జిల్లాలో పోలీసు అమలు సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపీస్




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... సంగారెడ్డి జిల్లాలో అక్టోబర్ 1 నుంచి 31వ తేదీ వరకు పోలీస్ శాఖ అమలు చేస్తున్నట్లు ఎస్పీ రుపీస్ సోమవారం ఒక ప్రకటనలు తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా ర్యాలీలు సభలు సమావేశాలు నిర్వహించవద్దని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సభలు సమావేశాలు గాని ఏ ఇతర సమస్యలు ఉన్న రాజకీయ నాయకుడు ఎలాంటి మీటింగు సభలు సమావేశాలు పెట్టిన పోలీసుల అనుమతి పొందాలని ఆయన తెలిపారు. లేనిచో కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

**– జిల్లా ఎస్.పి .డి. ఉదయ్ కుమార్ రెడ్డి..**



వాసవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని (అక్టోబర్ 01 వ తేది నుండి 31 వ తేదీ వరకు) పాటు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి .తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. గారు హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.

## మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు.

వాసవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు) సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర అస్తిత్వమైన బతుకమ్మ పండుగ సంబరాలు కళాశాల మెయిన్ క్యాంపస్ లో ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ .లాంచనంగా ప్రారంభించారు. అలాగే ఆర్ట్స్ క్యాంపస్లో కూడా చరిత్ర సహాయాచార్యులు మహేంద్ర ల గణపతి ఆధ్వర్యంలో ప్రారంభించబడినాయి. కళాశాలకు చెందిన విద్యార్థినులు సంప్రదాయ బద్ధమైన దుస్తులను ధరించి ఎంతో ఆసక్తిగా వేడుకలలో పాల్గొన్నారు. ఈ బతుకమ్మ సంబరాలు కళాశాల మహిళ సాధికారత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఉదయం నుండి విద్యార్థినులు వివిధ రకాల పువ్వులని తీసుకొని వచ్చి బతుకమ్మలను అందంగా తయారు చేసి ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత విభాగం బాధ్యులు డాక్టర్ శ్రీలత, అధ్యాపకులు సుధారాణి, హరిత, నిదర్శిని, డాక్టర్ అరుంధతి, సంధ్య శ్రీ , ఆఫీసు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# కార్మిక చట్టాలు రద్దు చేసే వరకు ఉద్యమిస్తాం సిఐటియు.




సంగారెడ్డి వాస్తవతెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కేంద్ర ప్రభుత్వం అమలు చేసే కార్మిక చట్టాలను రద్దు చేసే వరకు ఉద్యమిస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి మల్లేశం అన్నారు. లేబర్ చట్టాలను రద్దు చేయాలని కోరుతూ కమిషనరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక వైఖరిని అవలంబిస్తుందని విమర్శించారు. కార్మికులకు సాయం చేయవలసినటువంటి కేంద్ర ప్రభుత్వాలే కార్మికులను నిలువునా దోపిడీ చేస్తుంటే ఇలా ఊకుంటామని సిఐటియు నాయకులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వము చిన్న కంపెనీలు గాని పెద్ద కంపెనీలు గాని భారతదేశంలో బాగా వస్తున్నాయి కార్మికులకు మంచి ఉపయోగాలు ఉంటాయని చెప్పడం మటుకే గాని ఇలాంటి సంస్థలు లేవు వారు చేసింది ఏమీ లేదు ఉన్నటువంటి కార్మికులకే వారి యొక్క జీతాలను కోతలు చేసి పిండిస్తున్నారని ఆయన తెలిపారు. ఇంతవరకు ఓటీ చేసినా కార్మికులకు డబల్ కట్టించడం లేదని ఆయన ఎదవ చేశారు. కొన్ని కార్మిక సంస్థల్లో కార్మికులకు టిఫిన్ మంచి అందించడం లేదని ఆరోపించారు మరియు మధ్యాహ్నం భోజన సమయంలో భోజనానికి అవసరపడిన కూరగాయలు గాని చకినీలు గాని సాంబార్ గాని విడ్డూరంగా ఉందని ఆయన కార్మికులను ఎప్పుడైతే పరిశ్రమలు బాగా చూసుకుంటాయో ఆ యొక్క పరిశ్రమ ముందంజలో ఉంటుందని ఆయన తెలిపారు. ఈ యొక్క ధర్నాలో సిఐటియు నాయకులు సంఘం నాయకులు అందరూ పాల్గొన్నారు..

## జిల్లా బ్లూ కోట్స్ మరియు పెట్రో కార్ సిబ్బందితో సమీక్షా సమావేశం

– జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి .



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు ) సోమవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి . జిల్లా బ్లూ కోట్స్ మరియు పెట్రో కార్ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసి సిబ్బందికి పలు సూచనలు చేయడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా ఎన్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి. మాట్లాడుతూ.. డయల్ 100 అనగానే మొదటగా పోలీస్ ఏ గుర్తుకొస్తారని డయల్ 100 ఎమర్జెన్సీ సర్వీసెస్ ద్వారా ప్రజలను రక్షించడంలో పోలీసుల ఆధునిక సాంకేతికత పరిజ్ఞానం యొక్క సామర్థ్యానికి నిదర్శనం అని బ్లూ కోట్స్ మరియు పెట్రో కార్ సిబ్బంది 24 %ఇ%7 ప్రజలలో ప్రజలతో ఉంటారు కాబట్టి ఎక్కడ ఏమి జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించేలా ప్రజలతో సంబంధాలు పెంచుకోవాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు. తద్వారా నేరాలను ముందే అంచనా వేసి నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పెంచాలని, శాంతి భద్రతలకు సంబంధించిన ప్రతీ అంశాన్ని ముందుగానే అంచనా వేయగలగాలని సూచించారు. అలాగే డయల్ 100 కాల్ గాని ప్రజల వద్ద నుండి ఏదైనా అత్యవసర ఫోన్ కాల్ వచ్చినప్పుడు పోలీస్ పెట్రో కార్ డ్రైవర్లు అత్యవసర సమయంలో ప్రజలు వినియోగించే కాల్స్ పట్ల వేగవంతమైన స్పందన తప్పక ఇవ్వాలని తక్కువ సమయంలోనే సంఘటన స్థలానికి చేరి సేవలు అందించాలని, డయల్ 100 సిబ్బంది, ప్రజల పట్ల బాధ్యతగా మెలగాలని, అత్యవసర సమయంలో అందుబాటులో ఉండి, వాహనాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.సిఐ . సందీప్ రెడ్డి .డీసీఆర్బీ సిఐ.మధుసూదన్ గౌడ్ , ఐటీ కోర్ టీం సిబ్బంది .అమర్ బ్లూ కోట్స్ మరియు పెట్రో కార్ సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ సంగారెడ్డి కార్యాలయం ముందు ధర్నా.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీమాణిక్యం.... తిరుమలలో కల్తీ లడ్డూలను నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. గోవిందస్వామి నామాలను జబించు తూ భజరంగ్దళ్ రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్ చంద్ర మాట్లాడుతూ తిరుమల కల్తీ లడ్డు కారకులను కటి నంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తెలివి లేని దద్దమ్మలు అందరూ కలిసి తిరుపతి యొక్క లడ్డును ప్రసాదాన్ని కల్తీ చేసి లడ్డులను అమ్ముకున్నారని వారు తెలిపారు. తిరుపతి అంటేనే పలు రాష్ట్రాలకు వెంకటేశ్వర స్వామి భక్తులు, కోట్ల సంఖ్యలో ఉన్నారని వారు తెలిపారు, అందరినీ ఈ గోమాంసం గోవునీయతో చేసినటువంటి నెయ్యి లడ్డూలను పంచుతూ కల్తీ చేసి ప్రజలను కూడా కల్తీ చేసి దేవుడు వద్ద విశ్వాసనీయంగా ఉన్నామని చెప్పడం నేరమని వారు తెలిపారు. ఇలాంటి సంఘవిద్రోక శక్తులను కల్తీ చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి జైల్లో పెట్టాలని వారు తెలిపారు. ఈ యొక్క ధర్నాలో రాజేశ్వరరావు దేశ్పాండే, డాక్టర్ అరుణ వెంకట నరసింహారెడ్డి ద్వారక రవి విశ్వహిందూ పరిషత్ నాయకులు అందరూ పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట తార ప్రభుత్వ కళాశాల ఎన్ ఎస్ ఎస్ వి భాగాలు మరియు ఎన్సిసి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని తెలిపినారు. అంటు వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రతపై ప్రజలలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనదేనా అని తెలిపినారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించి పరిశుభ్రమైన వాతావరణాన్ని సృష్టించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న కార్యక్రమమే స్వచ్ఛభారత్ అని అందులో మనమందరము భాగస్వాములు కావాలని తెలిపినారు. స్వచ్ఛత ఈ సేవ అనేది ఒక స్వకార్యమని దాన్ని మనమందరం పాటిస్తే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చునని తెలిపినారు .ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సుమతి, డాక్టర్ సదయ కుమార్, డాక్టర్ జోష్ణ, ఎన్సిసి అధికారి డాక్టర్ విజయ తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో భారత సేవా రత్న నేషనల్ అవార్డు గ్రహీతగా నీరుడి మహేష్ ముదిరాజ్



హైదరాబాద్,వాస్తవ తెలంగాణ న్యూస్: సోమవారం హైదరాబాద్ సరస్వతి ఆడిటోరియం లో స్ఫూర్తి ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను గుర్తించి భారత సేవా రత్న అవార్డు గ్రహీతగా జిన్నారం మండలం రాళ్లకత్త గ్రామానికి చెందిన నీరుడి మహేష్ ముదిరాజ్ గారికి పలు సేవా కార్యక్రమాలు సోషల్ ఆక్టివిటీస్ గుర్తించి స్ఫూర్తి ఎన్జీవో సంస్థ డాక్టర్ ఆకుల రమేష్ గారు సరస్వతి ఆడిటోరియంలో పలు ఆర్గనైజర్స్ జాతీయ నాయకుల చేతులమీదుగా మహేష్ ముదిరాజ్ గారికి శాలువాతో సత్కరించి మెడల్ వేసి అవార్డును అందించడం జరిగింది నీరుడు మహేష్ మాట్లాడుతూ ఈ అవార్డు ఇచ్చినందుకు స్ఫూర్తి ఎన్జీవో సమస్త ఆర్గనైజర్ డాక్టర్ ఆకుల రమేష్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ అవార్డు తీసుకున్నందుకు మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తానని బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా నిలుస్తానని ఆయన పేర్కొన్నారు.

## పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎంపీ,ఎమ్మెల్యే

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఎస్ఎన్ కాలనీలో ఒక కోటి 23 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నూతన భవనాన్ని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తో కలిసి ప్రారంభించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. ఈ కార్యక్రమం లో స్థానిక కార్పోరేటర్లు పుష్పా నగేష్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, మండల విద్యాధికారి రాథోడ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## నష్ట పరిహారం చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో ఇటీవల కరెంట్ షాక్ తో మృతి చెందిన నల్లా సాయి కుమార్ కుటుంబానికి విద్యుత్ శాఖ తరపున మంజూరైన ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం చెక్కుని అందజేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అనంతరం గుమ్మడిదల మండలం అన్నారం, జిన్నారం మండలం లక్ష్మీపతిగూడెం గ్రామాల్లో ఇద్దరు రైతులకు చెందిన రెండు బర్రెలు విద్యుత్ షాక్ తో మృతి చెందగా, 40 వేల రూపాయల చొప్పున 80 వేల రూపాయలు నష్ట పరిహారం అందించారు. హాజరైన జిల్లా పరిషత్ వైస్ మాజీ చైర్మన్ ప్రభాకర్, గుమ్మడిదల మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్,విజయ్ భాస్కర్ రెడ్డి, ఎండి హుస్సేన్,మహేష్, విద్యుత్ శాఖ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 3 లక్షల రూపాయల ఎల్ఓసి అందచేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం రుద్రారం గ్రామానికి చెందిన శివయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం స్థానిక ఎమ్మెల్యే ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన 3 లక్షల రూపాయల విలువైన ఎలసినీ శివయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెలయ్యే గూడెం మహిపాల్ రెడ్డి అందచేశారు.

## బాధ్యతగా పనిచేయాలి..



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) ప్రజాధనం దుర్వినియోగం చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ పురపాలక అధికారులకు సూచించారు.సోమవారం మెదక్ పురపాలిక సర్వసభ్య సమావేశం అధ్యక్షులు చంద్రపాల్ అధ్యక్షతన పుర కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా చెర్మాన్ చంద్రపాల్, ఉపాధ్యక్షులు మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ.... గత వారం రోజులుగా మెదక్ పట్టణంలో పలు ప్రాంతాల్లో నీరు ఎందుకు రావడం లేదని, పట్టణ ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. పుష్కలంగా వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలకు నీరు అందించకపోవడం చాలా దారుణమన్నారు. ప్రణాళిక ప్రకారం పనులు చేయాలని ఆదేశించారు. అందుకు స్పందించిన డీఈఈ మహేశ్ పంపు హౌజ్ వద్ద నీటిని పంపిణీ చేసే మోటర్ కాలిపోయిందన్నారు. గల నెలలోనే రూ.50 వేలు పెట్టి. మరమ్మత్తు చేయించాం కదా, మరలా ఈ నెల రూ. లక్ష మరమ్మత్తులకు పెట్టారు ఎందుకు అని ప్రశించారు. మరమ్మత్తులు చేసే క్రమంలో నాణ్యమైన వస్తువులు ఉపయోగించకపోవడం, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ప్రజాధనం దుర్వినియోగం అవుతుందన్నారు. పలు ఉత్సవాల కోసం పట్టణంలో విద్యుత్తు దీపాల కోసం రూ. లక్షలు ఖర్చు చేసి అద్దెకు తెస్తున్నారు. ఆ అద్దెకు పెట్టే ఐదు'తో నూతనవి వచ్చేవి కదా ఆ దిశగా ఎందుకు ఆలోచించడం లేదని అసహనం వ్యకం చేశారు ఇప్పుడు పని చేసే భవిష్యతు తరాలకు ఉపయోగపడే విదంగా చూడాలని అన్నారు

# మూసీ ప్రాజెక్ట్ పెద్ద స్కామ్

-మొదటిపేజీ తరువాయి

ఇందిరమ్మ రాజ్యంలో మీరు ఇండ్లు కట్టిస్తరని ప్రజలు ఓట్లు వేశారు. ఇందిరమ్మ ఇండ్లని మీరే చెప్పారు. కానీ, పేదల ఇండ్లుకూలగొడతమని చెప్పుంటే ఒక్కరంటే ఒక్కరు కాంగ్రెస్‌కు ఓటు వేస్తుండెనా..? ఒక్కసారి ఆలోచన చేయాలని ముఖ్యమంత్రిని అడుగుతున్నా. ముఖ్యమంత్రి మూడునాలుగు రోజులుగా మీడియాకు మొఖం చాటేశాడు. లేకపోతే మీడియాతో చిట్‌చాట్‌లు చేసేవాడు. ఇప్పుడు చేస్తలేడు. ఎందుకు? భయం. అవతల ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుంటున్నది. అధికారులను ముంగట పెడుతున్నరు. అమెరికా వెళ్లి బోగస్ కంపెనీలు తెచ్చిండు వాళ్ల అన్నగాడు. వెయ్యికోట్ల పెట్టుబడి పెట్టే మొగాడు ఎప్పుడైండు.. అన్నిపైసలు యాడికేలి వచ్చినయ్.. రేవంత్ పంపి అక్కడికేలి తెప్పిస్తున్నడా? అని సోషల్ మీడియాలో రాంగనే ఏం చేయాలి.. జయేశ్ రంజన్ రావాలి. రామకృష్ణరావు వచ్చి సంజాయిషీ ఇవ్వాలి. ఇవాళ హైదరాబాద్ మూసీలో ఈ రకంగా దుర్మార్గం ఎలా చేస్తరంటే.. ఓ దాన కిశోర్, ఓ రంగనాథ్ రావాలి. ఎందుకు నీ మంత్రులు ముందటికి రావడం లేదు' అంటూ ప్రశ్నించారు.

**మంత్రులు మూసీపై మాట్లాడరెందుకో..**

'మంత్రులు వచ్చి మూసీ గొప్పదనం ఎందుకు చెప్పడం లేదు. మూసీ ఎంత జనరంజక ప్రాజెక్టు.. అద్భుతమైన ప్రాజెక్టో.. రాష్ట్రం ఎంత మురిసిపోతదరి.. ఎన్ని అద్భుతాలు జరుగతయో ఎందుకు చెప్పడం లేదు. చేతకావడం లేదా? లేక సరుకులేదా? వాస్తవాలు చెప్పేధైర్యం లేక.. అధికారుల వెనుక దాక్కుంటే కుదరదు ముఖ్యమంత్రి. అసలు మేనిఫెస్టో చెప్పు. నీ గ్యారంటీ కార్డుల సంగతి చెప్పు. వందరోజుల్లో అమలు చేస్తామని చెప్పి.. 300రోజులకు కూడా.. ఏం చేయని నీ అశక్తతను చెప్పు. మరి ఎందుకు ఎవడి కోసం ఈ కూల్చివేతలు.. ఎవడి కోసం రూ.1.50లక్షల కోట్లు చెప్పాలి. ఇవాళ ఒక్కొక్క బాధితుడు చెబుతుంటే.. ఏడుస్తుంటే.. చిన్న పిల్లలు ప్లకార్డులు పట్టుకొని బడి బంద్ చేసి రోడ్లెక్కితే ఓ మంత్రి అంటున్నడు. రూ.5వేల కోసమట సోషల్ మీడియాలో మాట్లాడుతున్నారటా.. అందరూ కాంగ్రెసోళ్ల లెక్క ఉండరు. రూ.50కోట్లకు పీసీసీ ప్రెసిడెంట్ అమ్ముకోవడం.. రూ.500 కోట్లకు ముఖ్యమంత్రి పదవి అమ్ముకోవడం.. మంత్రులు పర్సంటేజీలు పంచుకొని ఒకరినొకరు కాపాడుకునే ప్రయత్నం చేయడం.. మీ కాంగ్రెస్ మాదిరిగా దిక్కుమాలిన అలవాట్లు తెలంగాణ బిడ్డలకు అస్సలు ఉండవు' అన్నారు.

**శ్రీధర్‌బాబు వ్యాఖ్యలపై ఆగ్రహం**

'ఆత్మగౌరవంపై కొడితే.. ఆత్మగౌరవం విషయానికి వస్తే మంత్రి శ్రీధర్‌బాబు.. తెలంగాణ ప్రజలు తిరగబడితే గ్రామాల్లో తిరగలేని పరిస్థితి వస్తుంది. మీరంటే గౌరవం ఉన్నది. చదువుకున్న వ్యక్తి.. సంస్కారవంతంగా మాట్లాడుతారనే గౌరవం ఉండేది. కానీ, మీ మాటలతో పోతున్నది. మొన్న ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్లాడుతున్నదరు అని అతితెలివి. నిన్ననేమో రూ.5వేల కోసం సోషల్ మీడియాలో ముఖ్యమంత్రిని బూతులు తిడుతున్నరని మాట్లాడతావా? నువ్వుపోయి వాళ్ల ఇంటిపై పడి ఇండ్లు కూలగొడుతామంటే దేవుడచ్చిండని మొక్కుతరా? ఇవాళ అందరూ ఏడుస్తున్నరు. బీపీలు పెరిగి.. షుగర్లు పెరిగి.. ఈఎంఐలు ఎలా కట్టాలి.. మరి మా పరిస్థితి ఏంది? కష్టపడి కట్టుకున్న ఇల్లు కూలగొడుతున్నరని ఆరోగ్యాలు దెబ్బతింటున్నయ్. గర్భిణులు ఏడుస్తుంటే.. చిన్నపిల్లలు గూడు చెదిరి ఏడుస్తుంటే ఆ మాటలు అనడానికి మీకు మనసు ఎలా ఒప్పింది? సంస్కారం ఉన్నోడివి.. చదువుకున్నోడివి గౌరవం ఉండేది. సహవాస దోషం అనుకుంటా.. ఓటుకు నోటు దొంగల పక్కనే కూర్చొని నువ్వు అలాగే అయిపోయినవ్. శ్రీధర్‌బాబు కూడా చెడిపోయిండు. ఇది మంచిది కాదు. ఇప్పటి వరకు ముగ్గురు చనిపోయారు. కూకట్‌పల్లిలో బుచ్చమ్మ చనిపోయింది వాస్తవం కాదా? మా నాయకులు హరీశ్‌రావు, సబితక్క, తలసాని గాంధీకి వెళ్తే అడ్డుకున్నది వాస్తవం కాదు. చిన్నపిల్లల ఆవేదన రోజూ కనిపిస్తలేదా? హైకోర్టుకు అర్థమైంది.. నీకు అర్థం కావడం లేదా? ఆయనను తిడుతున్న తిట్లు మాకే మంచిగ అనిపిస్తలేదు. అలాంటి తిట్లు వినలేదు. చూడలేదు. భయం వేస్తుంది. పొరపాటున కాంగ్రెసోళ్లు అటువైపుగా వెళ్లకండి ముందే చెబుతున్న. దానికి మా బాధ్యత కాదు. ప్రజలు విపరీతమైన కోపంలో ఉన్నారు' అంటూ హెచ్చరించారు.

**బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదు..**

'కాకపోతే ఒకటిమాత్రం పక్కా. ఇవాళ వేలాది కుటుంబాలను రోడ్డునపడేసి.. లక్షలాది నిరాశ్రయులను చేసి.. పేద, మధ్యతరగతి ప్రజలు అన్ని అనుమతులు తీసుకొని కట్టుకున్న బిల్డింగ్‌లను కూలగొడుతానంటే మాత్రం బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. ఖచ్చితంగా వారికి అండగా నిలబడుతాం. మా నాయకులు వారికి మాట ఇచ్చివచ్చారు. మా ఎమ్మెల్యే సుధీర్ చైతన్యపురిలో చెప్పడం నేను చూశా. బుల్డోజర్ అంటూ వస్తే దానికి అడ్డంగా నేనే నిలబడతా అని చెప్పిండు. తప్పకుండా మేం అందరం చెబుతున్నాం. బుల్డోజర్‌లు వస్తే వాటికి అడ్డుగా బీఆర్ఎస్ పార్టీ నేతలం అందరం నాతో సహా నిల్చుంటాం. అడ్డుకుంటాం అని చెబుతున్నది. ఇది మంచిది కాదు. మీరిది చేయాలనుకుంటే ఓ పద్ధతి ఉంటది. మొదట ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి. ఆరు గ్యారంటీలు అమలు చేయండి. రైతు రుణమాఫీ పూర్తి చేయ్. ఆరు గ్యారంటీలు అమలు చేసి.. అందరి ఖాతాల్లో డబ్బులు వేయ్. ఆ తర్వాత రూ.1.50లక్ష కోట్లు నీ అయ్య జాగీరా? నీ ఇష్టం వచ్చినట్లు ఖర్చుపెడతా అనడానికి.. ప్రజల సొమ్ము అది. నువ్వు ఉంటవ్ పోతవు రేపు. రూ.1.50లక్షల కోట్లు నీ విలాసాలకు.. కాస్మోటిక్ హంగులకు వెచ్చిస్తావా? పేదప్రజలు చస్తుంటే.. గూడుచెదిరి ఏడుస్తుంటే.. నా ఇష్టం వచ్చిన ప్రాజెక్టు చేస్తానంటే.. ఎవడి కోసం చేస్తావ్.. ఎట్లా చేస్తవ్.. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా? అందుకే ప్రజాకోర్టులోనూ ఎండగడుతాం. అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళ్తాం' అన్నారు.

మూసీ ప్రాజెక్ట్ పెద్ద స్కామ్.. ఆరోపించిన కేటీఆర్

మూసీ రివర్ ఫ్రంట్ పెద్ద స్కామ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఆయన సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మూసీ ప్రాజెక్టు విషయంలో సీఎంని ప్రశ్నిస్తున్నా. మేం మొత్తం దేశంలో ఉండే అన్ని ప్రాజెక్టుల వివరాలు తెప్పించాం. నామామీ గంగే డీపీఆర్, ప్రాజెక్ట్ వివరాలు.. ప్రాజెక్టు పూర్వపరాలు తెప్పించాం. నమామీ గంగే ప్రాజెక్టుపై ఆసక్తితో వివరాలు తెప్పించాను. 2400 కిలోమీటర్ల గంగానది ప్రక్షాళన కోసం కేంద్రం ఈ ప్రాజెక్ట్ స్టార్ట్ చేసింది. ఈ ప్రాజెక్టుకు పెట్టిన బడ్జెట్ రూ.40వేలకోట్లు. 2400 కిలోమీటర్ల గంగా నదికి రూ.40వేలుకోట్లు. 50 కిలోమీటర్ల మూసీ సుందరీకరణ కోసం ఈ ముఖ్యమంత్రి రూ.1.50లక్షలకోట్ల ఖర్చు అవుతుందని సీఎం చెబుతున్నారు. దీన్ని స్కామ్ అనక ఏమనాలి? దీనివెనుక ఉన్న మతలబు ఏంటీ? చెప్పాలి కదా. అనుమతులు ఇచ్చిన ఇండ్లను కూల్చడమంటే ప్రభుత్వానికి తన వ్యవస్థ మీద, తన యంత్రాంగం, పరిపాలనపై తనకే పట్టులేనితనానికి నిదర్శనం కాదా? అని అడుగుతున్నా'నన్నారు.

**సెక్రటేరియట్‌ని కూలుస్తడేమో..**

'మున్సిపల్ మంత్రిగా నేను ఎనిమిదేళ్లు పని చేశాను. కూల్చాల్సి వస్తే.. మొదట కూల్చాల్సింది హైడ్రా కమిషనర్ ఆఫీసర్. కమిషనర్ ఎక్కడ కుసున్నడో.. బుద్ధ భవన్ నాలామీదున్న ఉన్నది. దాంట్లోనే ఎలక్షన్ కమిషనర్ ఉన్నడు. హైడ్రా కమిషనర్ ఉన్నరు. అందులో ఉమెన్స్ కమిషన్ ఉన్నది. మొదట ఆ భవనం కూల్చాలి. రెండోది ఏ జీహెచ్ఎంసీ పర్మిషన్‌లు ఇస్తదో.. ఆ జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని కూల్చాలి. జీహెచ్ఎంసీ ఆఫీస్ కూడా నాలాపైనే ఉన్నది. మరి ఇతరులకు సుద్దులు చెప్పే ముందు నీకాడికేలి మొదలిపెట్టాలి కదా. నాకు తెలిసి సీఎంకి అవకాశం ఇస్తే.. కొత్తగా కట్టుకున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం కూలుస్తడు. ఆయనో లక్ష్యం పెట్టుకున్నడు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా పెట్టుకున్నడు. సెక్రటేరియట్ చూడంగనే అందరికీ కేసీఆర్ గుర్తుకు వస్తడు. మొన్న గణపతి బొప్ప మోరియా అనుకుంటా వెళ్లారు. అక్కడికి రాంగనే కేసీఆర్ గుర్తుకు వచ్చిండు.. కేసీఆర్ పాటలు పెట్టంగనే ముఖ్యమంత్రికి ఇరిటేషన్ వస్తున్నది. సందు ఇస్తే అది ఎఫ్‌టీఎల్ అని సెక్రటేరియట్‌ని కూలుస్తడేమోనని నాకు డౌట్' అన్నారు.

**రాహుల్.. ప్రియాంక ఎక్కడ?**

'మూసీ బాధితుల ఆక్రందనలు చేస్తున్నా.. ఇబ్బంది పడుతుంటే.. నిన్న మొన్నటి వరకు డైలాగ్‌లు కొట్టిన మీ అధినాయకులు ఎక్కడా? మీ రాహుల్ గాంధీ యేడీ? మీ ప్రియాంక గాంధీ ఎక్కడ? ఇది వరకు వచ్చి ఓట్లు అడుక్కునప్పుడు.. అశోక్‌నగర్‌లో చాయ్ తాగుతూ.. షాదాబ్ హోటల్‌లో బిర్యానీ తింటూ యాక్టింగ్‌లు చేస్తూ బ్రహ్మాండమైన నటనా కౌశలాన్ని ప్రదర్శించి ఓట్లు దండుకున్నారు కదా. మరి ఈ రోజు ఆక్రందనలు వినిపించడం లేదా? కాంగ్రెస్ పెద్దలకు. ఢిల్లీ పార్టీలను ఎప్పుడు గెలిపించినా గల్లీల్లో ప్రజల ఆక్రందనలు ఇలాగే ఉంటాయ్. నేను ఇంకోమాట అడుగుతున్న. మాట్లాడితే ప్రతి సందర్భంలో మమ్మల్ని అడిగేవారు. రిటర్న్ ఆన్ ఇన్వెస్ట్‌మెంట్ ఎంత? అని అడిగారు. కాళేశ్వరం కడుతుంటే ఆ నాడు అడిగారు. కాళేశ్వరంతో ఏం సాధిస్తారు.. పెట్టుబడి పెట్టి ఏం చేస్తారని పదేపదే అడిగేది. కాళేశ్వరం అనేది ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీస్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు. ఒక పంటకు 40లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే ప్రాజెక్టు. పరిశ్రమలకు 10శాతం నీళ్లు వస్తాయి. హైదరాబాద్ మహానగరంతో పాటు వేలాది గ్రామాలకు తాగునీరు ఇచ్చే ప్రాజెక్టు. హైదరాబాద్ నెత్తిమీద శాశ్వతంగా ఒక కుండపెట్టినట్టే కరువు తీర్చే కల్పతురువు కాళేశ్వరం. కాళేశ్వరం కట్టం తర్వాత వరిసాగులో భారతదేశంలో తెలంగాణ టాప్. ఇది కాళేశ్వరం పుణ్యం కాదా? రూ.లక్షకోట్ల పెట్టుబడితో ఏం జరిగిందంటే.. తెలంగాణ వరిసాగులో టాప్‌గా నిలిచింది' అన్నారు.

**మూసిలో ఒక్క రిజర్వాయర్ ఉన్నదా..?**

'కాళేశ్వరంతో తాగునీటి సమస్య పోయింది. హైదరాబాద్‌కు తాగునీటి సమస్య రానే రాదు. మరి నేను అడుగుతున్న రేవంత్‌రెడ్డి చెప్పు. రూ.1.50లక్షల కోట్ల మూసీ ప్రాజెక్టుతో మురిసేదెంత మంది ? నీ మూసితో రిటర్న్ ఆన్ ఇన్వెస్ట్‌మెంట్ రాష్ట్రానికి ఎంత? మూసీ ప్రాజెక్టుతో ఒక్క ఎకరానికి సాగునీరు వస్తుందా? ఒక రైతుకు లబ్ధి చేకూరుతుందా? ఇప్పటికే మూసీ కింద ఉన్న ఆయకట్టు కాకుండా కొత్తగా ఏమన్న వస్తుందా? మూసీ ప్రాజెక్టులో రిజర్వాయర్ ఉన్నదా? పంప్ హౌస్ ఉన్నదా? అండర్‌గ్రౌండ్ టన్నెల్ ఉన్నదా? ఏం లేకున్నా రూ.1.50లక్షలకోట్లంటే స్కామ్ కాదా? మీరు మాట్లాడితే, మీ రాహుల్ గాంధీ వచ్చి కాళేశ్వరం బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు ఏటీఎం అన్నడు. మూసి ప్రాజెక్టు కాంగ్రెస్ పార్టీకి రిజర్వ్ బ్యాంకా? రూ.1.50లక్షల కోట్లంటే భారతదేశంలోనే అతిపెద్ద కుంభకోణం కాదా? నామామీ గంగేకి రూ.40వేలకోట్లు. సబర్మతి రివర్ ఫ్రంట్ 38.5కిలోమీటర్లు. దానికి మొత్తం ఖర్చు. రూ.7,050కోట్లు. కొద్దిగా పనులు మిగిలి ఉన్నాయట.. ఇంకా నడుస్తున్నయ్. దాని తర్వాత యమున రివర్ ప్రాజెక్ట్ 22 కిలోమీటర్లు. దాని ఖర్చు వెయ్యి కోట్లు. నమామీ గంగేలో ఖర్చు అయ్యింది రూ.20వేలకోట్లు. ఇంకా రూ.20వేలకోట్లు ఖర్చు అవుతుందని వారి అంచనా' అని తెలిపారు.

**థేమ్స్ నదికి కూడా ఖర్చుపెట్టింది రూ.40వేలకోట్లు**

'థేమ్స్ నదికి కూడా ఖర్చుపెట్టింది దాదాపు రూ.40వేలకోట్లు. వీటన్నింటికంటే అద్భుతాన్ని ఆవిష్కరిస్తాననంటే.. రిటర్న్ ఆన్ ఇన్వెస్ట్‌మెంట్ ఎంత? రాష్ట్ర ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఎంత? ఎవరి కోసం మూసీ ప్రాజెక్టు చేపడుతున్నవ్ చెప్పాలి. మురిసెటోళ్లు ఎవరు? ఎగిరిగంతేసేది ఎవరు? నిన్ను ఒత్తిడి చేస్తున్నది ఎవరు? అసలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా పైసలు లేవు అంటవ్. పక్క రాష్ట్రంలో చంద్రబాబు పెన్షన్లు పెంచలేదా? అధికారంలోకి రాంగనే వారంలో పెంచాడు కదా? నువ్వు ఎందుకు రూ.4వేలకు పెంచడం లేదు. దానికి పైసలు లేవు. ఈ రోజు వానాకాలం లాస్ట్ డే. ఇంత వరకు రైతుబంధు దిక్కులేదు. రైతులు అడుగుతున్నరు. నాట్లు వేశామ్.. సీజన్ అయిపోతుందని ఎప్పుడు పైసల్ వస్తయని అడుగుతున్నరు.. దానికి సమాధానం లేదు. రుణమాఫీ కావాలని రైతులు సెల్ఫీల ఉద్యమం చేస్తున్నరు. దానిమీద సమాధానం రాదు. కొత్త హామీలు కాదు.. ఇచ్చిన హామీలు ఏమాయ్యాయంటూ.. పెన్షన్లు ఎగ్గొట్టావంటే చెప్పేటోడు లేదు' కేటీఆర్ మండిపడ్డారు.

## మూసి వంతెనలు పరిశీలించిన ఎమ్మెల్యే



వలిగొండ ,సెప్టెంబర్30(వుదయం ప్రతినిధి): రైతులకు సాగునీరు సక్రమంగా అందించడం కోసం మండలంలోని పలు గ్రామాలు సంగెం, ప్రొద్దుటూరు,నాతాళ్ళగూడెం,వలిగొండ, మల్లేపల్లి ,వెల్వర్తి, మొగిలిపాక, చిత్తాపురం, ముద్దాపురం గ్రామాలలో గల భీమలింగం కాలువను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం పరిశీలించారు.పలు కల్వర్టులు, కాలువ వెడల్పు పనులు మరియు గుర్రపు డెక్క ఆకులు పరిశీలించి వెంటనే మరమ్మత్తులు చేపట్టి రైతులకు సాగునీరు సక్రమంగా అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.అంతే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో పనిచేసి గోదావరి జలాలను రప్పించి మూసి సుందరికరణకు కృషి చేస్తారన్నారు.హైడ్రా అనేది ప్రజల మంచి కోసమే అని.. అనవసరంగా ప్రజలను రెచ్చగొట్టి ప్రతి పక్షాలు రాద్ధాంతం చేయడం సరికాదన్నారు.కాంగ్రెస్ తోనే ప్రజలకు అభివృద్ధి జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు, పాశం సత్తి రెడ్డి, కంకల కిష్టయ్య,కుంభం వెంకట్ పాపిరెడ్డి,చిట్టేడి జనార్దన్ రెడ్డి, బోళ్ల శ్రీను,బత్తిని సహాదేవ్,బత్తిని లింగయ్య,ఉలిపె మల్లేశం,ఉద్దగిరి భాస్కర్, మోటే పరంధాములు,మోటే నరసింహా,సామ రాంరెడ్డి,కాసుల వెంకన్న,పలుసం సతీష్,పాలకూర్ల వెంకటేశం,వంగాల అశోక్,కొండూరు సాయి, బత్తిని వరుణ్, అరుణ్,నగేష్, ఎమ్మె లింగస్వామి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దసరా లోపు కొత్త ఉపాధ్యాయులు

-మొదటిపేజీ తరువాయి



పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్య మీద పెట్టేది ఖర్చు కాదని తెలిపారు. పది నెలల్లోనే 11062 టీచర్ల భర్తీకి తాము కృషి చేశామని అన్నారు. ఇది తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని తెలిపారు.తమ ప్రభుత్వం వచ్చిన అనతికాలంలోనే 30వేల ఉద్యోగ పత్రాలు అందజేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. గురుకులాల గురించి కేసీఆర్ చెప్పారని..కానీ మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. తక్కువ సమయంలోని డీఎస్సీ ఫలితాలు ఇచ్చామని, పరీక్షల నిర్వహణ నుంచి నియామకాల వరకు... 65 రోజుల్లో 11 వేలకు పైగా పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. పేదలకు కూడా విద్యను అందుబాటులోకి తీసుకురావాలనేది తమ ప్రభుత్వం ధ్యేయమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లో 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించామని వెల్లడించారు. త్వరలో గ్రూప్ 1 పరీక్షల ఫలితాలను విడుదల చేస్తామన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించే లక్ష్యంలో భాగంగా మొదటి ఏడాదే 60,000 ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు చెప్పారు.

11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ పరీక్ష నిర్వహించగా 2.45 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. దరఖాస్తుదారుల్లో 87.61 శాతం మంది పరీక్షలకు హాజరయ్యారు. సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు (6,508 పోస్టులు) గరిష్టంగా 88,000 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 2,629 మంది స్కూల్ అసిస్టెంట్లు, 727 మంది భాషా పండితులు, 182 మంది ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, 220 మంది స్కూల్ అసిస్టెంట్లు, 796 మంది సెకండరీ గ్రేడ్ టీచర్ నియామకాల కోసం పరీక్ష నిర్వహించారు.

తమ ప్రభుత్వంలో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. వంద నియోజక వర్గాల్లో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ స్కూల్స్ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పదేళ్లలో కేసీఆర్ టీచర్ల పదోన్నతులు, బదిలీలు ఎందుకు చేయలేదని నిలదీశారు. దీని వల్ల టీచర్లలో నిరాశ ఏర్పడిందని చెప్పారు. 36వేల మంది టీచర్ల బదిలీలను ఎలాంటి విమర్శలు లేకుండా తాము పూర్తి చేశామని తెలిపారు. కేసీఆర్ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోలేదని.. దాని వల్ల కొంత సమస్యలు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

## హైడ్రా అంటే కూల్చివేతలే కాదు..



-మొదటిపేజీ తరువాయి

ఇరువైపులా సర్వేలతో హైడ్రాకు సంబంధం లేదని ఆయన క్లారిటీ ఇచ్చారు. అక్కడి నివాసితులను హైడ్రా తరలించడం లేదని వివరించారు. అక్కడ ఎలాంటి కూల్చివేతలు హైడ్రా చేపట్టడం లేదని, మూసీ పరివాహక ప్రాంతంలోని ఇళ్లపై హైడ్రా మార్కింగ్ చేయడం లేదని రంగనాథ్ పేర్కొన్నారు. మూసీ సుందరీకరణ ప్రత్యేక ప్రాజెక్టు అని, దీనిని మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చేపడుతోందని వివరించారు.

హైడ్రా అంటే కూల్చివేతలే కాదని కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. హైడ్రా పరిధి ఔటర్ రింగు రోడ్డు వరకే అని ఆయన తెలిపారు. నగరంలోనే కాదు.. రాష్ట్రంలో.. ఆఖరకు ఇతర రాష్ట్రాల్లో కూల్చివేతలను కూడా హైడ్రాకు ఆపాదించి సామాజిక మాధ్యమాలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని అన్నారు. హైడ్రా పేదల నివాసాల జోలికి వెళ్లదని ఏవీ రంగనాథ్ తెలిపారు. అలాగే నివాసం ఉంటే ఆ ఇళ్లను కూల్చదని చెప్పారు. కూల్చివేతలన్నీ హైడ్రావి కాదని స్పష్టం చేశారు. ప్రజలు, సామాజిక మాధ్యమాలు ఈ విషయాన్ని గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ప్రకృతి వనరుల పరిరక్షణ, చెరువులు, కుంటలు, నాలాలను కాపాడటం, వర్షాలు, వరదల సమయంలో రహదారులు, నివాస ప్రాంతాలు మునిగిపోకుండా చర్యలు తీసుకోవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. మూసీ నదికి ఇరువైపులా సర్వేలతో హైడ్రాకు సంబంధం లేదని కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. అక్కి నివాసితులను హైడ్రా తరలించడం లేదని చెప్పారు. అక్కడ ఎలాంటి కూల్చివేతలను హైడ్రా చేపట్టడం లేదని పేర్కొన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలోని ఇళ్లపై హైడ్రా మార్కింగ్ చేయడం లేదని స్పష్టం చేశారు. మూసీ సుందరీకరణ ప్రత్యేక ప్రాజెక్టు అని.. దాన్ని మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చేపడుతోందని తెలిపారు.

**హైడ్రా లక్ష్యం కూల్చివేతలు కాదు..**

కూల్చివేతలు కాదు..చెరువుల పునరుద్ధరణ హైడ్రా లక్ష్యమని ఆయన చెప్పారు. పేదలు, మధ్య తరగతి ప్రజల ఇళ్లను హైడ్రా కూల్చివేయదని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని, అసత్య ప్రచారాలు నమ్మొద్దని రంగనాథ్ అన్నారు. హైడ్రా పరిధి ఔటర్ రింగ్ రోడ్డు వరకేనని ఆయన స్పష్టం చేశారు. నగరంలోనే కాదు.. రాష్ట్రంలో.. ఆఖరుకు ఇతర రాష్ట్రాల్లో కూల్చివేతలు కూడా హైడ్రాకు ఆపాదించి సామాజిక మాధ్యమాల్లో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. " కూల్చివేతలన్నీ హైడ్రావి కావు. ప్రజలు, సామాజిక మాధ్యమాలు గుర్తించాలి. ప్రకృతి వనరుల పరిరక్షణ, చెరువులు, కుంటలు, నాలాలను కాపాడడం, వర్షాలు, వరదల సమయంలో రహదారులు, నివాస ప్రాంతాలు మునిగిపోకుండా చర్యలు" అనిఆయన వివరించారు.

# నేతలకు నడ్డా ఫుల్ క్లాస్

**హైదరాబాద్ :** పార్టీ శ్రేణులపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అసంతృప్తి వ్యక్తం చేశారు. సభ్యత్వ నమోదుపై నడ్డా ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు సభ్యత్వ నమోదు 50 లక్షల టార్గెట్ ఇచ్చింది జాతీయ నాయకత్వం. అయితే, 15 రోజుల్లో నేతలు 9 లక్షల సభ్యత్వాన్ని మాత్రమే పూర్తి చేశారు. మిగిలిన 40 లక్షల టార్గెట్ ని 15 రోజుల్లో పూర్తి చేయాలన్నారు నడ్డా. నేతలంతా రెగ్యులర్ గా ప్రజల మధ్యన ఎందుకు ఉండటం లేదని ప్రశ్నించారు. అధికార పార్టీ హామీలపై పోరాటం చేయాలని నేతలకు సూచించారు నడ్డా.ఎమ్మెల్యే అభ్యర్థులు, ఎంపీ అభ్యర్థులు పార్టీకి ఎమ్మెల్యేలు, ఎంపీలతో సమానం. మీరు క్షేత్రస్థాయికి వెళ్ళండి. శక్తి కేంద్రాల వేదికగా బలోపేతం చేయండి. ప్రజల్లో ఉండండి. పార్టీని శక్తిమంతంగా తయారు చేయండి. మీరెందుకు రెగ్యులర్ గా ప్రజల మధ్య ఉండడం లేదు..? అధికార పార్టీ హామీలపై పోరాటం చేయాలి కదా. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన కార్యక్రమాలను, వైఫల్యాలను కూడా ప్రజలకు గుర్తు చేయాలి కదా..? సభ్యత్వ నమోదు కూడా స్పీడ్ గా కావడం లేదు. ఎందుకిలా? 50 లక్షల టార్గెట్ పెట్టుకుని ఇప్పటివరకు 9 లక్షలు మాత్రమే చేస్తారా.?" అని పార్టీ శ్రేణులపై ఆగ్రహం వ్యక్తం చేశారు జేపీ నడ్డా.15 రోజుల్లో లక్ష్యాన్ని పూర్తి చేయాలని నడ్డా చెప్పారు. ఎంపీలు, పోటీ చేసిన వారు మండలానికి వెళ్లి సభ్యత్వం




కోసం పని చేయాలి. శక్తి కేంద్రం వరకు ఎమ్మెల్యేలు వెళ్లాలి. సభ్యత్వ నమోదు డ్రైవ్ కు మంచి స్పందన వస్తోంది. తెలంగాణలో ఎక్కువ సభ్యత్వం చేయాలని, అధికారంలోకి వచ్చేలా పని చేయాలని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేలా పని చేయాలన్నారు. 15 రోజుల అనంతరం మరోసారి సమావేశం అవుతానని నడ్డా చెప్పారు. కేవలం సభ్యత్వం నమోదు కోసమే నడ్డా ఇక్కడికి వచ్చారు. మూడు ఎమ్మెల్సీ ఎన్నికల సభ్యత్వం కోసం కూడా పని చేయాలన్నారు". బీజేపీ ముఖ్య నేతలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పోటీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశమయ్యారు. ప్రధానంగా బీజేపీ సభ్యత్వ నమోదు, పార్టీ బలోపేతంపై ఫోకస్ చేశారు నడ్డా. పార్టీ నేతల నుంచి వివరాలు రాబట్టారు. అదే సమయంలో వారికి దిశా నిర్దేశం చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించాలన్న లక్ష్యంతో బీజేపీ ముం దుకెళ్తోంది. ఈ క్రమంలో తెలంగాణలో 50 లక్షల సభ్యత్వ నమోదు చేయాలనే టార్గెట్ పెట్టుకుంది. నెల రోజుల్లో ఈ లక్ష్యాన్ని పూర్తి చేయాలని దిశానిర్దేశం చేసింది. అయితే, 15 రోజులు అవుతున్నా కేవలం 9 లక్షల సభ్యత్వాలు మాత్రమే పూర్తయ్యాయి. మిగిలిన 40 లక్షల చిల్లర సభ్యత్వాలు పూర్తి కాకపోవడంపై నడ్డా కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. వరుసగా పండుగలు వస్తున్న నేపథ్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం స్పీడ్ అందుకోలేంటూ పార్టీ శ్రేణులు జేపీ నడ్డా దృష్టికి తీసుకెళ్లిన పరిస్థితి ఉంది. వచ్చే 15 రోజుల్లో సభ్యత్వ నమోదు డ్రైవ్ ని వేగవంతం చేయాలని, వీలైనంత తొందరగా ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు జేపీ నడ్డా.

## జిల్లా వ్యాప్తంగా నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ. శ్రీ చెన్నూరి రూపేష్, ఐ.పి.యస్.



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## మాదిగలకు ఎప్పుడు అండగా ఉంటా..

**- మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు...**



వాస్తవ తెలంగాణ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) మాదిగ ,మాదిగ ఉప కులాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని, వారిని తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ రావు వెల్లడించారు, పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లిలో ఎమ్మార్పీఎస్ నాయకుడు అల్లారం రత్నయ్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మాదిగ, మాదిగ ఉపకులాగా ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా మాదిగ రిజర్వేషన్ల కోసం మాదిగలు పోరాడుతున్నారని, ఇటీవల సుప్రీంకోర్టు మాదిగ రిజర్వేషన్లు ను ఆయా రాష్ట్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించిందని, దీన్ని తమ ప్రభుత్వం అమలు చేస్తుందని, ఎమ్మెల్యే రోహిత్ రావు వెల్లడించారు. మాదిగల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందని , వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన వెల్లడించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్లారం రత్నయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే రోహిత్ రావు తమకు అండగా ఉంటే తాము వారి వెంట ఎల్లవేళలా ఉంటామని వెల్లడించారు. మాదిగ రిజర్వేషన్లను వెంటనే అమలు చేయడానికి మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు తమ వంతు కృషి చేయాల్సిందిగా ఆయన కోరారు... అల్లారంకు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వాలి... ఎల్లవేళలా కుల మతాలకతీతంగా దళిత వర్గాలను అక్కున చేర్చుకొని సేవలందిస్తున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు అల్లారం రత్నయ్యకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని, సమావేశానికి హాజరైన దళిత నాయకులు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావుకు వినతి పత్రం అందజేశారు. పాపన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీ రిజర్వేషన్ అయిన విషయాన్ని వారు గుర్తు చేస్తూ, కుల మతాలకతీతంగా బీదల పెన్నిధిగా పేరుగాంచిన రత్నయ్య కు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇచ్చి ఆయనకు సరియైనన్యాయం చేయాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి త్యార్ల రమేష్, తో పాటు దళిత సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే రోహిత్ రావు



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సోమవారం గౌరవ శాసనసభ్యులు డాక్టర్ రోహిత్ రావు పర్యటనలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి విద్యార్థు లు, అధ్యాపకులు, సిబ్బంది ఘనమైన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు మాట్లాడుతూ కళాశాలలో ఉన్న సమస్యలను తాను వెంటనే పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని. అలాగే కళాశాల అభివృద్ధికి అవసరమైన అన్ని కోణాలలో సహాయ సహకారాలు అందజేస్తానని మాటిచ్చారు. కళాశాల విద్యార్థినులకు బస్సు సౌకర్యం గురించి అడుగగా వెంటనే డిపో మేనేజర్ తో మాట్లాడి సమస్యను పరిష్కారం చేయమని సూచించారు. అలాగే కళాశాలకు రోడ్డును కూడా ఆధునికరిస్తామని తెలిపారు. కళాశాలలో విద్యార్థినులకు మరుగుదొడ్ల నిర్మాణానికి కూడా తగిన చర్యలు తీసుకుంటామని మరియు విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కోసం ఆర్.ఓ ప్లాంట్ ను కూడా ఏర్పాటు చేయిస్తామని మాటిచ్చారు . తమ కళాశాలను సందర్శించడానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారిని ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సన్మానించారు

## ముగిసిన ఐఎఫ్ డబ్ల్యూజే సమావేశాలు

**- దేశవ్యాప్త జర్నలిస్టుల సమస్యలపై చర్చ**



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు మథుర/ఉత్తరప్రదేశ్,సెప్టెంబర్ 30: ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ డబ్ల్యూజే) 77వ జాతీయ కౌన్సిల్ సమావేశాలు ముగిసాయి. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని మథుర (బృందావన్)లో మూడు రోజుల పాటు జరిగిన ఈ సమావేశాలు సోమవారం ముగిసాయి. చివరి రోజు మొదటి సెషన్స్ లో ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర మంత్రి ధారాసింగ్ చౌహాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రెండవ సెషన్ లో హిమాచలప్రదేశ్ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు కే. విక్రమ్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన ఐఎఫ్ డబ్ల్యూ జే ప్రతినిధులు, ఆయా రాష్ట్రాల అనుబంధ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ న్యూస్ పేపర్స్ అండ్ న్యూస్ ఏజెన్సీస్ ఎంప్లాయిస్ ఆర్గనైజేషన్ నాయకులు పాల్గొని దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిపారు. ఈ సమావేశాలలో ఐఎఫ్ డబ్ల్యూజే సెక్రటరీ జనరల్ విపిన్ దులియా, కాన్ఫడరేషన్ అధ్యక్షుడు ఇందుకాంత్ దీక్షిత్, ప్రధాన కార్యదర్శి బలరాం యాదవ్, కార్యదర్శి పులిపలుపుల ఆనందం, మహిళా కార్యదర్శి శాంతకుమారి, నమ్రత భోరా, ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యులు,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రతినిధి వర్గం గవర్నర్ కు, మంత్రికి శాలువ కప్పి టీడబ్ల్యూజే ఎఫ్ మెమొంటోను బహుకరించారు. ఈ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్, కార్యదర్శులు కర్రా అనిల్ రెడ్డి, వివేకానంద,రాజశేఖర్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు కంతేటి రమాదేవి, దయాకర్, మాజీ సభ్యులు కుడితాడు బాపురావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.శంకర్ మండల విద్యాధికారి



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల మరియు ఇస్రీతాబాద్ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ప్రాథమిక పాఠశాల వెంకటాపూర్ లో 3వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన న్యాస్-2024,మాక్ టెస్ట్-2 ను పరిశీలించి, మిగితా తరగతిలలో ఎఫ్.ఎల్.ఎన్ మరియు వివిధ పాఠ్యాంశాలపై జరుగుచున్న ఉపాధ్యాయుల బోధనా పద్ధతులను పరిశీలించి విద్యార్థులకు సులభంగా అర్థం అయ్యేవిధంగా చార్ట్ లను వాడగలరని తెలపడం జరిగింది,ఇదే సమ్మేళనం లో గల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి అన్ని విషయాలను బాగా చదవాలని సూచించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఇస్రీతాబాద్ ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం విద్యార్థులకు ఇంగ్లీష్ పాఠ్యాంశాలను అభినయం చేస్తూ చెప్పి విధానం బాగుంది. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్,జయంతి, యూసూఫ్,సిఆర్పి రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీరంగవరం గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలి పంచాయతీ కార్యదర్శి వెంకట్ రమణ రెడ్డి

మేడ్చల్ వాస్తవ తెలంగాణ మేడ్చల్ గ్రామాల్లో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మండలం శ్రీరాంగవరం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని పంచాయతీ సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్లాస్టిక్ ని ఉపయోగించకూడదని ఇంటి యాజమాన్యులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందికి శ్రీరంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ లావణ్య రెడ్డి వారి సిబ్బందితో కలిసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్లు సిబ్బంది, డ్వాక్రా మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..



## స్థాయి సైన్స్ డ్రామాలో బీరంగూడ విద్యార్థులకు ప్రథమ స్థానం



అమీన్ పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్: జిల్లాస్థాయి సైన్స్ డ్రామా పోటీల్లో అమీన్ పూర్ మండలం బీరంగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. సోమవారం సైన్స్ కేంద్రంలో ఆరోగ్యం పరిశుభ్రత అంశంపై డ్రామా పోటీలు నిర్వహించారు. వీరిని ఈనెల 17, 18 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామని జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి తెలిపారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు మాదారం గ్రామస్తుల ధర్నా



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: అక్రమ క్రషర్లను తొలగించాలని కోరుతూ సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు జిన్నారం మండలం మాదారం గ్రామస్తులు సోమవారం ధర్నా నిర్వహించారు. మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ అనుమతి లేకుండా క్రషర్లు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. వీటి వల్ల గ్రామంలో ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ వల్లూరు క్రాంతికి వినతిపత్రం సమర్పించారు.

## ఎంపీ ఈటెల రాజేందర్ ఆధ్వర్యం లో రైతు హామీల సాధన సదస్సు...

**- పాల్గొన్నా నాగారం చైర్మన్ చంద్రారెడ్డి..**



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్. నాగారం మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఆధ్వర్యం లో ఇందిరా పార్క్ వద్ద రైతు హామీల సాధన సదస్సు నిర్వహించారు. ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి కళ్ళబొల్లి మాటలు, మోసపూరిత మాటలు చెప్పి అధికారం చెచిక్కించుకొని, రైతులను మోసం చేశాడు. ఇచ్చినా హామీలు నెరవేర్చక పోతే అధికారాన్ని ఎండకడుతమని హెచ్చరించారు. రైతుల కోసం ఎంత వరకూ అయినా పోరాడుతామని సదస్సులో తెలిపారు.

## ముచ్చటగా మూడు పెళ్లిళ్లు చేసుకున్న

**- మెదక్ మున్సిపల్ కమిషనర్ జానకిరామ్..**

వాస్తవ తెలంగాణ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) మెదక్ మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ పై ఓయూ పోలీసులకు ఫిర్యాదు చేసిన భార్య కళ్యాణి.. జానకిరామ్ మరో మహిళను పెళ్లి చేసుకున్నాడు అంటూ ఫిర్యాదు చేసిన కళ్యాణి..భర్త పెళ్లి విషయం తెలవడంతో నిలదీసిన భార్య కళ్యాణి..దీంతో కళ్యాణిని హత్య చేస్తానంటూ కారులో తీసుకెళ్లిన భర్త జానకిరామ్..కళ్యాణి కుటుంబ సభ్యులు డయల్ 100 కు సమాచారం ఇవ్వడంతో హబ్సిగూడ వద్ద జానకిరామును అదుపులోకి తీసుకున్న ఓయు పోలీసులు..మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ ఇప్పటివరకు మూడు పెళ్లిళ్లు చేసుకున్నాడు అంటూ ఫిర్యాదు చేసిన భార్య కళ్యాణి..



# కోల్డ్ ప్లే టికెట్ల వివాదం..

## బుక్‌మైషో సీఈఓకు మళ్లీ సమన్లు

బ్రిటిష్ రాక్ బ్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించి బుక్‌మైషో బ్లాక్‌లో టికెట్లు విక్రయించినట్లు ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ సంస్థ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు అశీష్ హేమరాజనికి మరోసారి సమన్లు జారీ అయ్యాయి. ముంబయి పోలీసులకు చెందిన ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ వీటిని ఇచ్చింది. గత వారమే తొలుత నోటీసులు ఇవ్వగా.. ఆయన విచారణకు హాజరుకాకపోవడంతో తాజా పరిణామం చోటుచేసుకుంది. వచ్చే ఏడాది జనవరిలో 19 నుంచి 21 వరకు నవీ ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియంలో కోల్డ్ ప్లే కార్యక్రమం జరగనుంది. బ్రిటిష్ రాక్‌బ్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కన్సర్ట్‌కు అనూహ్య స్పందన వస్తోంది.

దీంతో బ్లాక్‌లో ఈ ప్రోగ్రామ్ టికెట్ల విక్రయం జరిగినట్లుగా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ అంశంపై న్యాయవాది అమిత్ వ్యాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోల్డ్‌ప్లే టికెట్ ధర వాస్తవానికి రూ.2,500 ఉందని, కానీ థర్డ్ పార్టీ ద్వారా రూ.3 లక్షలకు విక్రయిస్తున్నారని అందులో ఆరోపించారు. కోల్డ్‌ప్లే అభిమానులను బుక్‌మై షో మోసం చేసిందని, అందుకుగానూ వీరిపై కేసు నమోదు చేయాలని ఆయన కోరారు. దీంతో ముంబయి పోలీస్ ఎకనమిక్ అఫెన్సెస్ వింగ్ విచారణ మొదలుపెట్టింది. ఇప్పటికే పలువురు బ్రోకర్లను గుర్తించింది. మరోవైపు ఈ అంశంపై వెంటనే దర్యాప్తు చేయాలని శివసేన డిమాండ్ చేసింది. ''టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చిన కొన్ని నిమిషాల్లోనే అమ్ముడయ్యాయి. దీంతో చాలామంది అభిమానులు నిరాశపడ్డారు. అభిమానుల నుంచి దోపిడీ చేయాలనే ఉద్దేశంతో టికెట్లను బ్లాక్ మార్కెట్లో విక్రయించి ఉండొచ్చు" అని శివసేన అధికార ప్రతినిధి ఆనంద్ దూబే మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందేకి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఇకపై ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఇదిలాఉంటే ఈ వ్యవహారంపై బుక్‌మైషో ప్రతినిధి ఇదివరకే స్పందించిన సంగతి తెలిసిందే. "కోల్డ్ ప్లే కన్సర్ట్ కోసం సెప్టెంబర్ 22న బుక్‌మైషోలో టికెట్ విక్రయాలు ప్రారంభమయ్యాయి.

# 10 కోట్ల మైలు రాయికి చేరిన హ్యుందాయ్..!



దక్షిణ కొరియాకు చెందిన కార్ల దిగ్గజం అరుదైన మైలు రాయికి చేరింది. నేటితో ఆ కంపెనీ 10 కోట్ల కార్లను తయారుచేసినట్లు ప్రకటించింది. కంపెనీని స్థాపించిన 57 ఏళ్లలో ఈ ఘనతను అందుకోవడం విశేషం. దీంతో ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆటోమోటీవ్ కంపెనీల్లో ఒకటిగా హ్యుందాయ్ నిలిచినట్లైంది. హ్యుందాయ్ సంస్థ అయోనిక్ 5 మోడల్ తొలి కారును 10 కోట్ల వాహనంగా దక్షిణ కొరియాలోని ఉల్సాన్ ప్లాంట్‌లో కస్టమర్‌కు అందజేసింది. "ప్రపంచవ్యాప్తంగా మా వాహనాల ఉత్పత్తి 100 మిలియన్ల (10 కోట్ల) మార్కును దాటడం చెప్పుకోదగ్గ విషయం. ఇది కేవలం మా కస్టమర్ల మద్దతుతోనే సాధ్యమైంది. వారు హ్యుందాయ్ మోటార్స్‌కు మద్దతుగా నిలిచారు. సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని.. సృజనాత్మకతను సుస్థిరంగా కొనసాగించడం మా వృద్ధికి కారణంగా నిలిచింది" అని సంస్థ ప్రెసిడెంట్, సీఈవో జేహూన్ ఛాంగ్ పేర్కొన్నారు. "మేము 100 మిలియన్ల మైలురాయిని చేరడానికి హ్యుందాయ్ మోటార్స్‌లోని ప్రతీ ఉద్యోగి శ్రమించారు. మా సంస్థ ఆధ్వర్యంలో విద్యుత్తు కార్ల ముందుకువెళ్లడానికి ఇది తొలి మెట్టు" అని కంపెనీ దేశీయ విక్రయ విభాగం అధిపతి, చీఫ్ సేఫ్టీ ఆఫీసర్ డాంగ్ సీక్ వెల్లడించారు. ఉల్సాన్ ప్లాంట్ 1968లో కార్యకలాపాలను ప్రారంభించింది. కొరియా ఆటోమొబైల్ పరిశ్రమ జన్మస్థలంగా దీనిని భావిస్తారు. ఆ దేశంలో తొలిసారి భారీగా ఉత్పత్తి చేసిన 'ది పోనీ' కారును 1975లో ఇక్కడే తయారు చేశారు. ప్రస్తుతం ఉల్సాన్ ప్లాంట్ విద్యుత్తకార్ల తయారీ హబ్‌గా నిలిచింది. ఇందుకోసం ప్రత్యేక ప్లాంట్‌నే హ్యుందాయ్ ఏర్పాటుచేసింది. ఈ సంస్థ జెన్సిస్ పేరిట ప్రీమియ బ్రాండ్ కార్లను, హైపెర్ఫార్మెన్స్ బ్రాండ్-ఎన్, విద్యుత్తు కార్ల విభాగంలో అయోనిక్ 5 మోడాల్స్ కార్లను ఈ-జీఎంపీ ప్లాట్‌ఫారంపై తయారుచేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా తుర్కియే, భారత్, అమెరికా, చెక్ రిపబ్లిక్ హ్యుందాయ్ తయారీ ప్లాంట్లు ఉన్నాయి.

# నస్రల్లాపై దాడితో భగ్గుమన్న చమురు ధరలు..!




హెజ్‌బొల్లా అధినేత నస్రల్లాను ఇజ్రాయెల్ వాయుసేన మట్టుబెట్టడం అంతర్జాతీయ చమురు మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపింది. ఈ పరిణామాలకు ఇరాన్ స్పందనపై ట్రేడర్లలో ఆందోళన నెలకొనడంతో ధరలు పెరిగాయి. బ్రెంట్ క్రూడ్ ధర పీపాకు 72 డాలర్లను దాటేసింది. ఇక వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌పై మాత్రం దీని ప్రభావం అంతగా లేదు. బ్రెంట్ క్రూడ్ నవంబర్ డెలివరీ కాంట్రాక్టులు 16శాతం పెరిగాయి. గత వారం బ్రెంట్‌క్రూడ్ ధర 3 శాతం పతనం కాగా.. డబ్ల్యూటీఐ ధర 5శాతం పడిపోయింది. నాడు చైనా ఆర్థికవ్యవస్థ ఒత్తిడిలో ఉందన్న వార్తలు వీటిని ప్రభావితం చేశాయి. బీజింగ్ రెండో అతిపెద్ద చమురు దిగుమతిదారు కావడంతో మార్కెట్ విశ్వాసం దెబ్బతింది. కానీ, సోమవారం నాటికి పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పతాకస్థాయికి చేరడంతో చమురు రవాణా కఠినంగా మారిపోతుందన్న భయాలు మొదలయ్యాయి. హెజ్‌బొల్లా, హమాస్, హూతీలపై దాడులకు ప్రతీకారంగా హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేస్తే ఇంధన ధరలు భగ్గుమనడం ఖాయం. అంతేకాదు.. ఇరాన్ నేరుగా యుద్ధంలోకి దిగే అవకాశం ఉందనే ప్రచారం కూడా మార్కెట్‌ను ప్రభావితం చేస్తోంది. ఏఎన్‌జెడ్ రీసెర్చ్ సంస్థ కూడా టెహ్రాన్ ఈ యుద్ధంలో దిగితే చమురు సరఫరా సమస్యాత్మకంగా మారుతుందని పేర్కొంది. మరోవైపు పశ్చిమాసిలోని గల్ఫ్ జలాల్లో అమెరికా నౌకలను మోహరించేందుకు ఆ దేశ రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ఇప్పటికే పచ్చజెండా ఊపారు. ఒకవేళ ఇరాన్ దాని అనుబంధ సంస్థలు పశ్చిమాసియాలో అమెరికా ప్రయోజనాలు దెబ్బతీస్తే తగిన చర్యలు తీసుకొంటామని పెంటగాన్ హెచ్చరికలు జారీ చేసింది. ఓవైపు లెబనాన్‌పై బాంబుల వర్షం కురిపిస్తూనే ఇజ్రాయెల్ ఆదివారం యెమెన్‌లోని హూతీ తిరుగుబాటుదారులపై భారీస్థాయిలో వైమానిక దాడులు నిర్వహించింది. ఓడరేవు పట్టణం హొదైదాలోని విద్యుత్కేంద్రాలపై బాంబుల వర్షం కురిపించింది. రస్ ఇసా నగరాన్నీ లక్ష్యంగా చేసుకుంది. ఈ దాడుల్లో నలుగురు మరణించగా, 33 మంది గాయపడ్డారు. సిరియాలోని అమెరికా బలగాలూ రెండు వేర్వేరు వైమానిక దాడుల్లో 37 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాయి.

# దసరాలోపు ఉమ్మడి మెదక్ జిల్లా నామినేటెడ్ పోస్టుల భర్తీకి సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్

**– ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రిగా సత్ఫలితాలనిచ్చిన మంత్రి సురేఖ కృషి**



వాస్తవం తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు ఉమ్మడి మెదక్ జిల్లాలో నామినేటెడ్ పోస్టుల భర్తీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ దిశగా జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారి ప్రయత్నాలు ఫలించాయి. మెదక్ జిల్లాలో నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయమై సోమవారం మంత్రి సురేఖ గారు మంత్రి దామోదర రాజనరసింహ గారితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి గారితో గంటకు పైగా చర్చలు జరిపారు. పలు సమీకరణాల పై సుదీర్ఘ చర్చ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి .నామినేటెడ్ పోస్టుల భర్తీ పై స్పష్టతనిచ్చారు. దసరా లోపు నామినేటెడ్ పోస్టులను భర్తీ పూర్తి చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సురేఖకు తెలిపారు.




# అరుదైన మైలురాయిని అందుకున్న హ్యుందాయ్!

దక్షిణ కొరియాకు చెందిన ఆటోమోటివ్ దిగ్గజ సంస్థ 'హ్యుందాయ్' అరుదైన మైలురాయిని అందుకుంది. సోమవారం గ్లోబల్ క్యుములేటివ్ ప్రొడక్షన్‌లో 100 మిలియన్ (10 కోట్ల) యూనిట్ల మైలురాయిని చేరుకుంది.కంపెనీ స్థాపించిన 57 సంవత్సరాలలో ఈ ఘనతను సాధించింది. అయోనిక్ 5 మోడల్ తొలి కారును 10 కోట్ల వాహనంగా దక్షిణ కొరియాలోని ఉల్సాన్ ప్లాంట్‌లో ఓ కస్టమర్‌కు అందజేసింది. ఈ సందర్భంగా ఉల్సాన్ ప్లాంట్‌లో హ్యుందాయ్ భారీ వేడుకను నిర్వహించింది. ప్రపంచవ్యాప్తంగా హ్యుందాయ్ వాహనాల ఉత్పత్తి 100 మిలియన్ల మార్కును దాటడం చెప్పుకోదగ్గ విషయం అని కంపెనీ ప్రెసిడెంట్, సీఈవో జేహూన్ ఛాంగ్ అన్నారు. 'ప్రపంచవ్యాప్తంగా మా వాహనాల ఉత్పత్తి 100 మిలియన్ల మార్కును దాటడం ఆనందంగా ఉంది. ఇది మా కస్టమర్ల మద్దతుతోనే సాధ్యమైంది. హ్యుందాయ్ మోటార్స్‌కు వారు మద్దతుగా నిలిచారు. సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని సృజనాత్మకతను కొనసాగించడం మా వృద్ధికి కారణంగా నిలిచింది' అని చెప్పారు. '100 మిలియన్ల మైలురాయిని చేరడానికి హ్యుందాయ్ మోటార్స్‌లోని ప్రతీ ఉద్యోగి శ్రమించారు. మా సంస్థ విద్యుత్తు కార్లలో ముందుకువెళ్లడానికి ఇది తొలి మెట్టు' అని కంపెనీ దేశీయ విక్రయ విభాగం అధిపతి డాంగ్ సీక్ పేర్కొన్నారు. 1968లో ఉల్సాన్ ప్లాంట్‌లో హ్యుందాయ్ కంపెనీ కార్యకలాపాలు ప్రారంభించింది. కొరియన్ ఆటోమొబైల్ పరిశ్రమ అభివృద్ధికి జన్మస్థలంగా ఈ ప్లాంట్‌ను భావిస్తారు. కొరియాలో భారీగా ఉత్పత్తి చేసిన ది పోనీ కారును 1975లో ఇక్కడే తయారు చేశారు. ప్రస్తుతం ఉల్సాన్ ప్లాంట్ విద్యుత్తకార్ల (ఈవీ) తయారీ హబ్‌గా నిలిచింది. ఇందుకోసం ప్రత్యేక ప్లాంట్‌నే హ్యుందాయ్ ఏర్పాటు చేసింది. ప్రపంచవ్యాప్తంగా తుర్కియే, భారత్, అమెరికా, చెక్ రిపబ్లిక్ దేశాల్లో హ్యుందాయ్ తయారీ ప్లాంట్లు ఉన్నాయి. 1967 నుండి 2024 ఆగస్టు వరకు బెస్ట్ సెల్లింగ్ మోడల్‌గా అవంటే ఉంది. ఇవి 15.37 మిలియన్ యూనిట్లు అమ్ముడయ్యాయి.

# హైదరాబాద్‌లో 32 శాతం పెరిగిన ఇండ్ల ధరలు



హైదరాబాద్‌లో ఇండ్ల ధరలు ఈ ఏడాది జులై-సెప్టెంబర్ క్వార్టర్‌లో ఏడాది ప్రాతిపదికన 32 శాతం పెరిగాయని రియల్‌ఎస్టేట్ కన్సల్టెన్సీ కంపెనీ అనరాక్ పేర్కొంది.కిందటేడాది జులై-సెప్టెంబర్ క్వార్టర్‌లో చదరపు అడుగు ధర సగటున రూ.5,400 ఉంటే ఈ ఏడాది సెప్టెంబర్ క్వార్టర్‌లో రూ.7,150 కి పెరిగిందని తెలిపింది. ఇండ్ల సేల్స్ మాత్రం 16,375 ఇండ్ల నుంచి 22 శాతం తగ్గి 12,735 యూనిట్లుగా రికార్డయ్యాయి. ఢిల్లీలో చదరపు అడుగు ధర సగటున రూ.5,570 నుంచి 29 శాతం పెరిగి రూ.7,200 కు, బెంగళూరులో 29 శాతం పెరిగి రూ.6,275 నుంచి రూ.8,100 కి చేరుకున్నాయి. ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ (ఎంఎంఆర్) లో ఇండ్ల ధరలు చదరపు అడుగుకి సగటున 24 శాతం పెరిగి రూ.13,150 నుంచి రూ.16,300 కి ఎగిశాయి. కిందటేడాది సెప్టెంబర్ క్వార్టర్‌లో పూణెలో చదరపు అడుగు ధర సగటున రూ.6,550 ఉండగా, ఈ ఏడాది సెప్టెంబర్ క్వార్టర్‌లో 16 శాతం వృద్ధి చెంది రూ. 7,600 కి, చెన్నైలో 16 శాతం పెరిగి రూ.5,770 నుంచి రూ.6,680 కి చేరుకున్నాయి. కోల్‌కతాలో సగటు ధరలు 14 శాతం పెరిగి రూ.5,000 నుంచి రూ.5,700 కి ఎగిశాయి. ఈ సిటీలలో అమ్మకాలు 1,20,290 యూనిట్ల నుంచి 11 శాతం తగ్గి 1,07,060 యూనిట్లకు పడ్డాయి.

# ఇండియాలో హైయ్యెస్ట్ ప్రాఫిట్స్ సంపాదించే కంపెనీలు..




ఇండియాలో అతి పెద్ద కంపెనీలు ఉన్నాయి. వాటిలో కొన్ని కంపెనీలు అయితే ఒక్క రోజులోనే వందల కోట్లు లాభాలు సంపాదిస్తూ ఆశ్చర్యపరుస్తున్నాయి సాధారణంగా ఒక వ్యక్తి 100 కోట్లు సంపాదించాలంటే అతని జీవితాంతం కష్టపడాలి.వ్యాపారంలోనైనా సింగిల్ డే లో వందల కోట్లు సంపాదించడం అంత సులభమైన పని కాదు కానీ ఈ బడా కంపెనీలో చాలా సింపుల్‌గా డైలీ వందల కోట్ల లాభాలు సంపాదిస్తూ ఆశ్చర్యపరుస్తున్నాయి. తాజాగా ఒక రిపోర్టు ఇండియాలో ఏ కంపెనీలు సింగల్ డే లో ఎక్కువ ఆదాయాలు సంపాదిస్తున్నాయో తెలియజేసింది.ప్రముఖ ఫైనాన్షియల్ న్యూస్ ఔట్‌లెట్ "ఈటీ మనీ" భారతదేశంలో ప్రతి రోజు ఎక్కువగా సంపాదించే కంపెనీల లిస్టును విడుదల చేసింది. ఆ లిస్టులో రిలయన్స్ ఇండస్ట్రీస్ కంపెనీ మొదటి స్థానంలో ఉంది. అంటే, రిలయన్స్ కంపెనీనే ప్రతి రోజు ఎక్కువ డబ్బు సంపాదిస్తోంది. 2024 సంవత్సరంలో, రిలయన్స్ కంపెనీ ప్రతి రోజు సుమారు 216.50 కోట్ల రూపాయలు సంపాదిస్తోంది. ఈ డబ్బులో ఎక్కువ భాగం ప్రముఖ మొబైల్ నెట్‌వర్క్ రిలయన్స్ జియో ద్వారా వస్తోంది. రెండవ స్థానంలో ఉన్నది ఎస్‌బీఐ బ్యాంకు. ఈ బ్యాంకుకి దేశంలో కోట్ల కొద్దీ కస్టమర్లు ఉన్నారు. ఈటీ మనీ రిపోర్టు ప్రకారం, ఎస్‌బీఐ ప్రతి రోజు సుమారు 186.70 కోట్ల రూపాయలు సంపాదిస్తోంది. ఇక ప్రముఖ ప్రైవేట్ బ్యాంకు హెచ్‌డీఎఫ్‌సీ ప్రధానంగా ఇళ్ల కొనుగోలుకు అప్పులు ఇస్తుంది. దేశంలో కోట్ల కొద్దీ మంది ఈ బ్యాంకు కస్టమర్లు ఉన్నారు. ఈ బ్యాంకు ప్రతి రోజు సుమారు 179.30 కోట్ల రూపాయలు సంపాదిస్తోంది. ప్రభుత్వ కంపెనీ ఓఎన్‌జీసీ భారతదేశంలో చమురు, గ్యాస్ ఉత్పత్తి చేసే అతిపెద్ద కంపెనీ ఇదే. ఈ కంపెనీ ప్రతి రోజు సుమారు 156.40 కోట్ల రూపాయలు సంపాదిస్తోంది. బడా సాఫ్ట్‌వేర్ కంపెనీ టీసీఎస్ ప్రతి రోజు సుమారు 126.30 కోట్ల రూపాయలు సంపాదిస్తోంది. ప్రైవేట్ బ్యాంకు అయిన ఐసీఐసీఐ రోజూ సుమారు 123.30 కోట్ల రూపాయలు సంపాదిస్తోంది.



# ఎముకల ఆరోగ్యానికి బెస్ట్ ఆప్షన్..

నువ్వులు.. భారతీయ వంటకాల్లో భాగంగా ఉన్నాయి. శక్తివంతమైన ఆరోగ్య ప్రయోజనాలతో పురాతన ఔషధాల్లో ఉపయోగించబడ్డాయి. గొప్ప పోషక విలువలతో నిండిన ఈ చిన్న విత్తనాలు.. శరీరం వేడిని నిర్వహించేందుకు.. రోగనిరోధక పనితీరుకు అవసరమైన కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలను అందించడంలో సహాయం చేస్తాయి. వీటిలో యాంటీఆక్సిడెంట్లు కూడా ఎక్కువగా ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచడంలో, ఆక్సీకరణ ఒత్తిడిని ఎదుర్కోవడంలో సాయంగా ఉంటాయి. యాంటీ ఇన్ ఫ్లమెటరీ లక్షణాలు.. వాతావరణ మార్పుల వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించవచ్చు. అంతేకాదు.. నువ్వులు మెగ్నీషియంకు గొప్ప మూలం. కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ అధికంగా ఉన్న నువ్వులు బలమైన ఎముకలను నిర్వహించడానికి ప్రయోజనకరంగా ఉంటాయి. రెగ్యులర్ వినియోగం ఎముక సాంద్రతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది.నువ్వులలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ముఖ్యంగా బహుళఅసంతృప్త, మోనోశాచురేటెడ్ కొవ్వులు, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. అదనంగా యాంటీఆక్సిడెంట్లు మొత్తం గుండె ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. నువ్వుల నుంచి తీసిన నూనెలో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది, ఇది చర్మాన్ని పోషించడంలో సహాయపడుతుంది. దీని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మపు చికాకులను తగ్గించడంలో, యవ్వన ఛాయను ప్రోత్సహించడంలో సహాయపడతాయి. నువ్వులలో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరచడంలో.. ఆందోళన, నిరాశ లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ విత్తనాలను ఆహారంలో చేర్చుకోవడం మొత్తం మానసిక ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఫైబర్ తో నిండిన నువ్వులు క్రమంగా ప్రేగు కదలికలను ప్రోత్సహించడం, మలబద్ధకాన్ని నివారించడం ద్వారా జీర్ణక్రియలో సహాయపడతాయి. ఫైబర్ కంటెంట్ ఆరోగ్యకరమైన గట్ మైక్రోబయోమ్‌ను నిర్వహించడానికి కూడా హెల్ప్ చేస్తుంది. నువ్వుల గింజలలోని నూనె కంటెంట్ తేమ, పోషణను అందించడం ద్వారా జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. రెగ్యులర్ ఉపయోగం జుట్టు తంతువులను బలోపేతం చేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

# అతిగా పని చేస్తే గుండెకు ప్రమాదం..



కష్టపడి పని చేయాలనే భావన తప్పు కాదు. కానీ మోతాదును మించిన శ్రమ గుండెను ప్రమాదంలోకి నెట్టేస్తుంది. ఆఫీసులో ఎక్కువ గంటలు పనిచేయడం వల్ల వచ్చే ఒత్తిడి మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా హార్ట్ హెల్త్ ను కూడా దెబ్బతీస్తుంది. వారానికి 35-40 గంటలు ప్రామాణికం కంటే ఎక్కువ పని చేయడం వల్ల స్ట్రోక్, కరోనరీ హార్ట్ డిసీజ్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. యునైటెడ్ స్టేట్స్, యూరప్, ఆస్ట్రేలియా నుంచి 60,000 కంటే ఎక్కువ మంది వ్యక్తుల డేటాను విశ్లేషించిన తర్వాత లాన్సెట్ అధ్యయనం ఈ కనెక్షన్‌ని వివరించింది

. ప్రామాణిక పని గంటలతో పోల్చితే ప్రతి వారం 55 గంటలు లేదా అంతకంటే ఎక్కువ సమయం పెట్టడం వల్ల స్ట్రోక్ వచ్చే ప్రమాదం 33 శాతం ఎక్కువగా, కొరోనరీ హార్ట్ డిసీజ్ వచ్చే ప్రమాదం 13 శాతం అధికమని విశ్లేషణ నిర్ధారించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, అంతర్జాతీయ లేబర్ ఆర్గనైజేషన్ చేసిన ప్రపంచ అధ్యయనం ప్రకారం.. ప్రతి వారం 55 గంటలు లేదా అంతకంటే ఎక్కువ పని చేయడం వల్ల స్ట్రోక్ వచ్చే ప్రమాదం 35 శాతం ఎక్కువ. ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్ వల్ల మరణించే ప్రమాదం 17 శాతం ఎక్కువ. కాగా ఎక్కువ గంటలు పని చేస్తున్నప్పుడు మనం పాటించే చెడు జీవనశైలి అలవాట్లు గుండెకు ఆరోగ్యకరమైనవి కావని చెప్తున్న నిపుణులు.. అవేంటో వివరిస్తున్నారు. చాలా డిమాండ్ ఉన్న కొన్ని రోజులలో మీ భోజనం స్పీడ్ గా ఉండటం సాధారణం.

కానీ ఇది రోజువారీ విషయంగా మారితే.. తక్కువ పండ్లు, కూరగాయలతో కూడిన అనారోగ్య కొవ్వులతో మీ శరీరానికి ఆహారం ఇస్తున్నారని అర్థం. ఇది అధిక బరువు పెరగడానికి దారితీస్తుంది. పని ఒత్తిడి కారణంగా మనం తినేటప్పుడు కూడా జాగ్రత్త వహించం. ఈ అలవాట్లన్నీ హృదయానికి మంచివి కావు.చాలా ఉద్యోగాలు గంటల తరబడి డెస్క్‌కి అతుక్కుపోయి ఉండాలని కోరుతున్నాయి. ఎక్కువ గంటలు కూర్చోవడం అంటే మీరు నిశ్చల జీవనశైలిని అనుసరిస్తున్నారని అర్థం. అంటే కదలిక లేకుండా ఉండిపోతున్నారు. ఈ కారకాలన్నీ మీ గుండె ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తాయి.

# నానబెట్టిన మెంతులతో ప్రయోజనాలు

ప్రతి భారతీయ వంట గదిలో ఉండే మెంతులు ఆరోగ్యానికి వరమని అంటున్నారు నిపుణులు. సాధారణంగా బరువు తగ్గేందుకు ఎంచుకునే ఈ గింజలు.. రోజూ ఉదయాన్నే తీసుకోవడం వల్ల భారీ ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ఇందుకోసం రెండు స్పూన్ల మెంతులను ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే ఆ వాటర్ తాగాలి. బరువు తగ్గడాన్ని వేగవంతం చేయడానికి మెంతి అత్యుత్తమ పదార్థం. ఈ విత్తనాలు ఆకలిని తగ్గిస్తాయి. కడుపు నిండుగా ఉందనే భావాలను పెంచుతాయి, తద్వారా అతిగా తినకుండా, బరువు తగ్గడాన్ని ప్రోత్సహిస్తుంది. అయితే అతిగా తినడం వల్ల కడుపులో ఇబ్బంది ఏర్పడవచ్చు. డయాబెటిక్ పేషంట్స్ ఇవి తీసుకునే ముందు వైద్యుల సలహా ఫాలో కావాలి. మెంతులు పీచు, ఖనిజాలు, ఇతర



పోషకాలను కలిగి ఉంటాయి. ఒక టేబుల్ స్పూన్ విత్తనాలలో రోజువారీ సిఫార్సు చేయబడిన ఐరన్ 20%, మాంగనీస్ 7%, మెగ్నీషియం 5% ఉంటాయి. మెంతి గింజల్లో శ్లేష్మం ఉంటుంది. ఇది జీర్ణశయాంతర మంటను తగ్గిస్తుంది. కడుపు, ప్రేగు గోడలను కోట్ చేస్తుంది. హార్ట్ బర్న్, యాసిడ్ రిఫ్లక్స్ విషయంలో ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు చెప్తున్నారు. మెంతిలో ఉండే సపోనిన్‌లు.. కొవ్వు పదార్థాల నుంచి కొలెస్ట్రాల్‌ను శరీరం శోషించడాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. మెంతులు హైపర్గ్లైసీమిక్ పరిస్థితులలో ఇన్సులిన్ స్రావాన్ని పెంచుతాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీని పెరిగేలా చేస్తాయి. ఈ విత్తనాలు పిసిఒఎస్ లేదా పిసిఒడికి కూడా ప్రయోజనకరంగా ఉంటాయి. రక్తహీనతను నయం చేయగలవు, రొమ్ము పాల సరఫరాను పెంచుతాయి, పురుషులలో టెస్టోస్టెరాన్ స్థాయిలను పెంచుతాయి. క్యాన్సర్‌ను నివారించవచ్చు.

# అధిక ప్రొటీన్ ఆరోగ్యానికి ప్రమాదమేనా?



శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే ప్రొటీన్ తప్పనిసరి. అయితే ఆరోగ్యానికి మేలు చేసే ఏ పదార్థం అయిన కూడా మితంగానే తీసుకోవాలి. అప్పుడే ఎలాంటి అనారోగ్య సమస్యలు రావు. అవసరానికి మించి ప్రొటీన్ తీసుకుంటే తప్పకుండా ఆరోగ్యం ప్రమాదంలో పడుతుంది. కండరాలు బలంగా పెరగడానికి, స్ట్రాంగ్‌గా ఉండటానికి ప్రొటీన్ తప్పనిసరి. కానీ ఎక్కువగా ప్రొటీన్ తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ప్రమాదమని వైద్య నిపుణులు చెబుతున్నారు. అధిక ప్రొటీన్ వల్ల మూత్రపిండాలు, కాలేయంపై ఒత్తిడిని తీసుకొస్తుంది. దీంతో అనారోగ్య సమస్యలు వస్తాయి. శరీరానికి రోజుకి ఎంత ప్రొటీన్ అవసరమో అంతే తీసుకోవాలి. అంతకంటే ఎక్కువగా తీసుకోవడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. సాధారణంగా పురుషులు అయితే రోజుకి 56 గ్రాములు, స్త్రీలు అయితే 46 గ్రాముల ప్రొటీన్ మాత్రమే తీసుకోవాలి. అంతకంటే ఎక్కువగా తీసుకుంటే తప్పకుండా అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరి ఎక్కువగా ప్రొటీన్ తీసుకోవడం వల్ల వచ్చే ఆ సమస్యలేంటో చూద్దాం. ప్రొటీన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల ఎముకలు బలహీనం అవుతాయి. దీంతో బోలు ఎముకల వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రొటీన్ వల్ల కండరాలు, ఎముకలు బలంగా మారుతాయి. కానీ అది మితంగా తీసుకున్నప్పుడు మాత్రమే. అధికంగా తీసుకుంటే ఇలాంటి సమస్యలతో ఇబ్బంది పడాల్సి వస్తుంది. అధిక ప్రొటీన్ వల్ల కొందరికి మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడతాయి. దీంతో సమస్య తీవ్రత పెరుగుతుంది. ప్రొటీన్ ఆరోగ్యానికి మంచిదే అని అధికంగా తీసుకుంటారు. కానీ దీనివల్ల అనుకూల కంటే ప్రతికూల అంశాలే ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి రోజుకి మితంగా మాత్రమే ప్రొటీన్ తీసుకోవడం మేలు. ప్రొటీన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల పెద్ద పేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొందరు ప్రొటీన్ కోసం పొడర్లు కూడా వాడుతారు. వీటిని తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువగా ప్రొటీన్ తీసుకోవడం వల్ల బాడీ డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. కాబట్టి ప్రొటీన్ తక్కువగా తీసుకుంటూ నీరు ఎక్కువగా తీసుకోవాలి.

# సరదాగా బరువు తగ్గాలనుకుంటున్నారా.?

జుంబా అనేది ఒక ప్రసిద్ధ నృత్య ఆధారిత వ్యాయామం. ఇది ఫిట్‌నెస్, వినోదంల సంపూర్ణ సమ్మేళనం. ఇది లాటిన్, అంతర్జాతీయ సంగీతం ఆధారంగా రూపొందించబడింది.ఇది శరీరాన్ని ఫిట్‌గా ఉంచడమే కాకుండా మనస్సును కూడా రిఫ్రెష్ చేస్తుంది. జుంబా 90 దశకంలలో ఉద్భవించింది. అప్పటి నుండి ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందింది. ఈ వ్యాయామం వివిధ రకాలైన నృత్య కదలికలను కలిగి ఉంటుంది. ఇది మీ బరువును తగ్గిస్తుంది. అంతేకాకుండా అనేక ఇతర ప్రయోజనాలను కూడా అందిస్తుంది.జుంబా అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే.. ఇది అధిక శక్తి కార్డియో వ్యాయామం. ఇందులో, వేగవంతమైన నృత్యం చేయబడుతుంది. ఇది హృదయ స్పందనను పెంచుతుంది. అంతేకాకుండా కేలరీలను బర్న్ చేయడంలో సహాయపడుతుంది. ఒక గంట జుంబా తరగతిలో, మీరు సుమారు 500-800 కేలరీలు బర్న్ చేయవచ్చు. ఇది బరువు తగ్గడానికి చాలా ప్రభావవంతంగా ఉంటుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దాంతో మీరు మరింత ఆరోగ్యంగా ఉంటారు. జుంబా కేవలం కార్డియో మాత్రమే కాదు. కండరాలను బలోపేతం చేయడానికి కూడా మంచి వ్యాయామం. ఇది వివిధ రకాల నృత్య కదలికలను కలిగి ఉంటుంది. ఇది మీ శరీరంలోని కాళ్లు, చేతులు, కడుపు మొదలైన వివిధ భాగాలను పని చేసేలా చేస్తుంది. ఇది మీ కండరాలను బలపరుస్తుంది. మీ బరువును సమతుల్యంగా ఉంచుతుంది. జుంబాను క్రమం తప్పకుండా చేయడం ద్వారా, మీరు స్లిమ్‌గా, ఖచ్చితంగా ఫిట్‌గా కనిపిస్తారు. ఇది మీ విశ్వాసాన్ని కూడా పెంచుతుంది. జుంబాలో అనేక డ్యాన్స్ మూవ్‌లు ఉంటాయి. ఇవి



మీ శరీరం సౌలభ్యాన్ని పెంచుతాయి. ఇది మీ శరీరాన్ని ఫ్లెక్సిబుల్‌గా మార్చే స్ట్రెచింగ్ వ్యాయామాలను కూడా కలిగి ఉంటుంది. ఇది మీ శరీరాన్ని మరింత సౌకర్యవంతమైనదిగా చేయడమే కాకుండా, గాయం ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. క్రమం తప్పకుండా జుంబా చేయడం వల్ల మీ శరీరం యొక్క సమతుల్యత మెరుగుపడుతుంది. ఇది మీరు రోజువారీ కార్యకలాపాలను సులభతరం చేస్తుంది. జుంబా శారీరకంగానే కాకుండా మానసిక ఆరోగ్యానికి కూడా ఉపయోగపడుతుంది . ఇందులో సంగీతం ఉపయోగించబడుతుంది. ఇది మీ మనస్సును సంతోషంగా ఉంచుతుంది. ముఖ్యంగా మనిషి ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే, సమూహ తరగతులకు హాజరు కావడం సామాజిక పరస్పర చర్యను పెంచుతుంది. ఇది మీకు సంతోషంగా అనిపిస్తుంది. కాబట్టి జుంబా అనేది పూర్తి వ్యాయామం. ఇది వినోదం, ఫిట్‌నెస్, మానసిక ప్రశాంతతను మిళితం చేస్తుంది.

# ఉదయం లేవగానే పచ్చి కొబ్బరి తినండి..



కొబ్బరి నీళ్ళు, కొబ్బరి పాలు మరియు కొబ్బరి నూనె రూపంలో వినియోగించే కొబ్బరి ఔషధ గుణాలు కలిగిన అద్భుతమైన ఆహారం. అన్ని కొబ్బరి ఉత్పత్తులను పచ్చి కొబ్బరి నుండి లేదా ఎండబెట్టడం ద్వారా తయారు చేస్తారు.కొబ్బరిలో అనేక రకాల పోషకాలు ఉంటాయి. ఫైబర్, కాల్షియం, పొటాషియం, ఫాస్పరస్ మరియు మెగ్నీషియం ఉంటాయి. ఇవి శరీరంలోని పోషకాల డిమాండ్‌ను తీరుస్తాయి. అందుకోసమని.. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవడానికి తరచుగా కొబ్బరి నీళ్లను తాగుతుంటారు. కొబ్బరి నీరే కాదు.. పచ్చి కొబ్బరి కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఉదయాన్నే పరగడుపున పచ్చి కొబ్బరి ముక్కను తినడం వల్ల సులభంగా బరువు తగ్గడంతోపాటు శరీరంలోని అనేక సమస్యలు నయమవుతాయి.పచ్చి కొబ్బరి ఒక అద్భుతమైన సూపర్ ఫుడ్ అని, ఇది బరువు తగ్గడానికి.. చర్మాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి ప్రతిరోజూ తినవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజంతా జీర్ణక్రియను మెరుగుపరచడానికి, ఉదయాన్నే ఒక ముక్క నమలండి. దాని ప్రభావం రోజంతా ఉంటుంది. పచ్చి కొబ్బరిని తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుసుకుందాం. పచ్చి కొబ్బరిని ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల మీ పేగు ఆరోగ్యంగా ఉంటుంది. కొవ్వు అధికంగా ఉండే పచ్చి కొబ్బరిని ఉదయం తీసుకుంటే.. మలబద్ధకం నుండి ఉపశమనం పొందుతారు. అలాగే.. జీర్ణక్రియ ఆరోగ్యంగా ఉంటుంది.

పచ్చి కొబ్బరిలో ఉండే ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు పేగులోని మంచి బ్యాక్టీరియాను పెంచి జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచుతాయి. కొబ్బరిలో అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. మలాన్ని విసర్జించడంలో సహాయపడుతుంది.

# రోజూ చూయింగ్ గమ్ తింటున్నారా..?



మీకు చూయింగ్ గమ్ లేదా బబుల్ గమ్ నమలడమంటే ఇష్టమా? రోజూ అదే పనిగా నములుతున్నారా? మీరు టైంపాస్ కోసం చూయింగ్ నములుతున్నారా? లేదా ముఖానికి మంచిదనే కారణంతో నములుతున్నారా?.. ఇందుకు కారణం ఏదైనా చూయింగ్ గమ్ నమలడం వల్ల కొన్ని లాభాలు ఉన్నాయి. కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. ఇంతకీ లాభాలు, నష్టాల ఏంటో తెలుసుకుందాం.. షుగర్ లేని గమ్.. ముఖ్యంగా జిలిటాల్‌తో గమ్ నమలడం నోటి ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ రకమైన గమ్ లాలాజల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. అంతేకాకుండా.. ఈ లాలాజలం నోటిలోని హానికరమైన ఆమ్లాలను తటస్థీకరిస్తుంది. పంటి ఎనామెల్‌ను మళ్లీ ఖనిజంగా మార్చడంలో సహాయపడుతుంది. ఇది కావిటీస్, చిగుళ్ల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అలాగే.. చూయింగ్ గమ్ తినడం వలన నోటిలో సెలవా లెవెల్స్ ఇంక్రీజ్ అయి నోరు దుర్వాసన రాకుండా చేస్తుంది. చూయింగ్ గమ్ మెదడులో రక్త ప్రసరణను పెంచుతుంది. ఇది ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో.. ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది.కొన్ని ఆరోగ్య నివేదికలు యాసిడ్ రిఫ్లక్స్ సమస్యను ఉపశమనం చేయడంలో చూయింగ్ గమ్ కూడా సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. చూయింగ్ గమ్ నోటి లోపల లాలాజల ఉత్పత్తిని పెంచుతుంది. ఈ లాలాజలంలో బైకార్బోనేట్ కనిపిస్తుంది. ఇది సహజ యాసిడ్ న్యూట్రలైజర్. ఇది గొంతు, అన్నవాహికలో ఉండే కడుపు ఆమ్లాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా ఎసిడిటీ నుండి ఉపశమనం లభిస్తుంది.చూయింగ్ గమ్ ఎక్కువగా నమలడం వల్ల టెంపోరోమాండిబ్యులర్ జాయింట్‌పై ఒత్తిడి ఏర్పడుతుంది. దీనివల్ల దవడ నొప్పి, తలనొప్పి, చెవి నొప్పి, నమలడం కష్టమవుతుంది. అనేక రకాల చక్కెర రహిత గమ్‌లకు ఆమ్ల రుచి జోడించబడుతుంది. ఇది ఎక్కువసేపు నమలడం వల్ల దంతాలకు హాని కలుగుతుంది. షుగర్ లెస్ చూయింగ్ గమ్‌లు మాత్రమే నమలండి. చూయింగ్ గమ్ తినడానికి సరైన సమయం..

భోజనం తర్వాత 10 నుండి 15 నిమిషాల పాటు షుగర్ లేని గమ్ నమలాలని వైద్య నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. అలాంటప్పుడు దవడ కండరాలపై పెద్దగా ప్రభావం చూపకుండా లాలాజలం ఉత్పత్తిని ప్రేరేపించి దంతాలను శుభ్రం చేస్తుందని చెబుతున్నారు.

# కాం(గెస్ సభల్లో పాకిస్థాన్ అనుకూల నినాదాలు ఎందుకు..?



కాం(గెస్ సభల్లో పాకిస్థాన్ అనుకూల నినాదాలు పెరుగుతున్నాయని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆరోపించారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న వేళ కాం(గెస్ నిర్వహిస్తున్న సభల్లో ఈ నినాదాలు లేవనెత్తుతున్నారని ఆయన అన్నారు. బాద్షాపుర్ ర్యాలీలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ పై విరుచుకుపడ్డారు. బుజ్జగింపు రాజకీయాలతో కాం(గెస్‌కు కంటిమీద కునుకులేకుండా పోయిందన్నారు. ''హరియాణాలో కొత్త (ట్రెండ్ చూస్తున్నాను. హతిన్ నుంచి థానేసర్ వరకు, థానేసర్ నుంచి పల్వల్ వరకు పాకిస్థాన్ అనుకూల నినాదాలు మిన్నంటుతున్నాయి. మీ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇలాంటి నినాదాలు చేస్తుంటే ఎందుకు మాట్లాడకుండా ఉంటున్నారు?'' అని రాహుల్ గాంధీని (ప్రశ్నించారు. ఆర్టికల్ 370కి తిరిగి తీసుకొస్తామని కాం(గెస్ ఇచ్చిన హామీపై ఆయన విరుచుకుపడ్డారు.'' కశ్మీర్ మనదా? కాదా? ఆర్టికల్ 370ని తొలగించడం సరైందా? కాదా? ఈ ఆర్టికల్‌ను మళ్లీ తీసుకొస్తామని కాం(గెస్, రాహుల్‌లు చెబుతున్నారు. రాహుల్ గాంధీ.. మరో మూడు తరాలు మారినా దీన్ని వెనక్కి తీసుకురాలేవు. కశ్మీర్‌ను రక్షించేందుకు హరియాణా యువత ఎన్నో త్యాగాలు చేశారు. వాటిని వృథా కానివ్వం'' అని అమిత్ షా అన్నారు.

కాగా.. హరియాణాలో అక్టోబరు 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా.. ఫలితాలు 8న విడుదల కానున్నాయి. ఈ ఎన్నికల్లో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కాం(గెస్, భాజపాతో సహా ఇతర పార్టీలు తీవ్రంగా యత్నిస్తున్నాయి.

# మాజీ ప్రత్యర్థికి కేబినేట్‌లో చోటిచ్చిన నెతన్యాహు



అటు హెజ్‌బొల్లాతో యుద్ధం, ఇటు యెమెన్ హౌతీలతో తిరుగుబాటు జరుగుతున్న సమయంలో ఇజ్రాయెల్ (ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక నిర్ణయం తీసుకున్నారు. తన మాజీ (ప్రత్యర్థి గిడియాన్ సార్‌ను కేబినేట్ లోకి తీసుకున్నారు. అయితే, నెతన్యాహు సంకీర్ణ (ప్రభుత్వాన్ని విస్తరించారు. అందులో భాగంగానే గిడియాన్ సార్ ని మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ఎలాంటి పోర్ట్‌ఫోలియో లేకపోయినా సెక్యూరిటీ కేబినేట్ లో కొనసాగేలా నెతన్యాహు ఒప్పందం కుదుర్చుకున్నారు. తమ దేశం కోసమే విభేదాలను పక్కకు పెట్టినట్లు తెలిపారు. ఇకపోతే, హమాస్, హెజ్ బొల్లా యుద్ధంలో సెక్యూరిటీ కేబినేట్ కీలక పాత్ర పోషిస్తుంది. మరో (ప్రత్యర్థి అయిన రక్షణ మంత్రి యోవ్ గాలంట్‌ను సైతం ఇందులో భర్తీ చేయాలని గిడియాన్ కోరారు. కాగా దీనిపై నెతన్యాహు నుంచి స్పష్టత రానుంది. ఇకపోతే, గిడియాన్ గతంలో నెతన్యాహూ తో కలిసే పనిచేశారు. ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణలను నెతన్యాహు సమర్థించారు. దీంతో, నాలుగేళ్ల (క్రితం పార్టీని వీడిన ఆయన.. మరో కొత్తపార్టీ (ప్రారంభించి మద్దతు కూడగట్టుకున్నారు. మరోవైపు, వారిద్దరూ పాలస్తీనా రాజ్యస్థాపనను తీవ్రంగా వ్యతిరేకిస్తారు. హెజ్ బొల్లాతో యుద్ధం, రాజకీయ (ప్రక్రియలు, బడ్జెట్ సహా పలు అంశాల్లో నెతన్యాహుకు గిడియాన్ సాయం చేయనున్నారు. మరోవైపు, ఒప్పందంలో భాగంగానే 120 సీట్లున్న పార్లమెంట్ లో నెతన్యాహూ మెజారిటీ కూటమిని 68 సీట్లకు వ్యాప్తింపజేశారు. కాగా.. (ప్రధాని కావాలని ఎదురుచూస్తున్న గిడియాన్ కు మరో అవకాశం దక్కినట్లైంది.

# హెజ్ బొల్లా అధినేత హత్యతో చమురు మార్కెట్ల తీవ్ర ప్రభావం

హెజ్‌బొల్లా అధినేత న(స్రల్లా హత్యతో చమురు మార్కెట్లపై తీవ్ర (ప్రభావం చూపింది. న(స్రల్లాను ఇజ్రాయెల్ వాయుసేన హతమార్చడంతో.. చమురు ధరలు కొండెక్కాయి. ఈ పరిణామాలపై ఇరాన్ స్పందించింది. దీంతో (ట్రేడర్లలో ఆందోళన నెలకొనడంతో ధరలు పెరిగాయి. (బెంట్ (క్రూడ్ ధర 72 డాలర్లను దాటేసింది. ఇక వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌పై మాత్రం దీని (ప్రభావం అంతగా లేదు. (బెంట్ (క్రూడ్ నవంబర్ డెలివరీ కాం(ట్రాక్టులు 16శాతం పెరిగాయి. గత వారం (బెంట్‌(క్రూడ్ ధర 3 శాతం పతనం కాగా.. డబ్ల్యూటీఐ ధర 5శాతం పడిపోయింది. అప్పట్లో చైనా ఆర్థికవ్యవస్థ ఒత్తిడిలో ఉందని వార్తలు రావడంతో అవి చమురు ధరలను (ప్రభావితం చేశాయి. చైనానే రెండో అతిపెద్ద చమురు దిగుమతిదారు కావడంతో మార్కెట్లో పరిస్థితి అధ్వానంగా మారింది. కానీ, సోమవారం నాటికి పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీ(వస్థాయిలో చేరడంతో చమురు రవాణా మరింత కష్టం అవుతుందని.. భయాలు వస్తున్నాయి. హెజ్‌బొల్లా, హమాస్, హూతీలపై దాడులకు (ప్రతీకారంగా హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేస్తే ఇంధన ధరలు భగ్గుమనడం ఖాయం. అంతేకాదు.

. ఇరాన్ నేరుగా యుద్ధం చేస్తుందని (ప్రచారం జరుగుతోంది. మరోవైపు పశ్చిమాసిలో అమెరికా నౌకలను మోహరించేందుకు అమెరికా డిఫెన్స్ సె(క్రటరీ లాయిడ్ ఆస్టిన్ ఇప్పటికే వివరుల వెల్లడించారు. ఇరాన్ లేదా దాని అనుబంధ సంస్థలు పశ్చిమాసియాలో అమెరికా (ప్రయోజనాలు దెబ్బతీస్తే తగిన చర్యలు తీసుకొంటామని పెంటగాన్ హెచ్చరికలు జారీ చేసింది. ఇకపోతే, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేస్తూనే.. యెమన్ లోని హౌతీలపైనా తిరుగుబాటు చేస్తోంది.

# నిరుద్యోగంపై అవాస్తవాలు

న్యూఢిల్లీ : ఎంప్లాయిస్ (ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్ఓ)లో చేరే ఉద్యోగుల సంఖ్య ఆధారంగా దేశంలో ఉద్యోగాల కల్పన పెరిగిందని, ఇది తమ (ప్రభుత్వ ఘనతేనని మోడీ సర్కారు చెప్పుకుంటున్నది. ఇపిఎఫ్ఓ సమాచారాన్ని దేశంలో ఉద్యోగాల కల్పనకు ముడిపెట్టటంలో హేతుబద్ధత లేదని నిపుణులు, విశ్లేషకులు అంటున్నారు. మోడీ సర్కారు అంకెల గారడీతో దేశంలోని (ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నదని చెప్తున్నారు. 2017, సెప్టెంబర్ నుంచి 2024, మార్చి మధ్య ఇపిఎఫ్ఓలో 6.2 కోట్ల మంది నికర చందాదారులు చేరారని ఇటీవల కేంద్ర కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2021-24 మధ్య 8 కోట్ల కంటే ఎక్కువ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించామని చెప్పుకోవటానికి తాత్కాలికంగా (ప్రభుత్వానికి ఇది కొంత వరకు ఉపశమనం కలిగించినా.. వాస్తవాలు సర్కారు వైఫల్యాన్ని బయటపడతాయని విశ్లేషకులు, నిపుణులు అంటున్నారు. 2017, సెప్టెంబర్ నుంచి కవర్ అయ్యే పేరోల్ డేటాను 2018, ఏ(ప్రిల్ నుంచి ఇపిఎఫ్ఓ విడుదల చేస్తున్నది. పేరోల్ డేటా ద్వారా ఇపిఎఫ్ఓలో తొలిసారి చేరుతున్నవారు, వైదొలుగుతున్నవారు, మళ్లీ చేరుతున్నవారి సంఖ్య తెలుస్తుంది. ఇపిఎఫ్ఓ నమోదులో నికర పెరుగుదలను ఉపాధి కల్పనకు ఆపాదించలేమని విశ్లేషకులు చెప్తున్నారు. ఇపిఎఫ్ కింద ఇప్పటికే ఉన్న లబ్ధిదారుల సంఖ్యకు ఇప్పటికే ఉన్న కొందరు కాం(ట్రాక్టు కార్మికులు వచ్చి చేరటం ద్వారా ఇపిఎఫ్ఓ కింద నమోదయ్యేవారి సంఖ్య పెరుగుతుంది. వాస్తవానికి అక్కడ ఎలాంటి కొత్త ఉపాధి కల్పన జరగదని వారు వివరిస్తున్నారు. నికర కొత్త ఇపిఎఫ్ఓ నమోదు ఎప్పుడూ ఉపాధి కల్పనగానూ చెప్పలేమన్న కీలక విషయాన్ని గుర్తుంచుకోవాలని అంటున్నారు. కొందరు గతంలో పని చేసినా.. ఇపిఎఫ్ కవరేజ్ కిందకు రానివారు కూడా ఉంటారు.

ఇలాంటి వారిని ఇపిఎఫ్ కవరేజ్ కిందకు తీసుకొచ్చి కొత్తగా ఉపాధి సంఖ్య పెరిగినట్టుగా చెప్పటం సరికాదని విశ్లేషకులు చెప్తున్నారు.

# మెరైన్ రఫేల్స్ యుద్ధవిమానాల డీల్‌కి తుది ధర ఖరారు

మెరైన్ రఫేల్స్ యుద్ధ విమానాల డీల్ కి సంబంధించిన తుది ధర ఖరారైంది. దీనికి సంబంధించిన తుదిధరను (ఫ్రాన్స్ భారత్ కు వెల్లడించింది. భారత నేవీ వార్ షిప్ ఐఎన్ఎస్ వి(క్రాంత్ కోసం మెరైన్ రఫేల్స్ యుద్ధ విమానాలను (ఫ్రాన్స్ నుంచి భారత్ కొనుగోలు చేస్తుంది. వీటి ధర విషయంలో భారత్ పట్టుబట్టడంతో (ప్రయోజనం అంతగా లేదని వార్తలొచ్చాయి. కానీ, భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పర్యటనకు కొద్దిగా ముందే ఈ వివరాలు రావడం విశేషం. గత వారం (ఫ్రాన్స్, భారత్ కు చెందిన (ప్రతినిధుల బృందాలు ఢిల్లీలో చర్చలు జరిపాయి. ఐఎన్ఎస్ వి(క్రాంత్ ఎయిర్‌(క్రాఫ్ట్ క్యారియర్ సహా వివిధ స్థావరాలపై మోహరించేందుకు 26 రాఫెల్ మెరైన్ జెట్‌లను కొనుగోలు చేయడానికి భారత్, (ఫ్రాన్స్ మధ్య చర్చలు జరుగుతున్నాయి. ప్యారిస్ లో జరిగే భారత్-(ఫ్రాన్స్ వ్యూహాత్మక చర్చల్లో ఎన్ఎస్ఏ అజిత్ దోవల్ పాల్గొననున్నారు. భారత నేవీ సరికొత్త విమాన వాహక నౌకను పూర్తిస్థాయిలో వినియోగించుకొనేందుకు ఈ డీల్ చాలా ముఖ్యం. దీంతో గవర్నమెంట్ టు గవర్నమెంట్ విధానంలో యుద్ధ విమానాల కొనుగోళ్లకు చర్చలు జరుగుతున్నాయి. దీనిలో భారత్ అభివృద్ధి చేసిన ఉత్తమ్ రాడార్‌ను కూడా విమానాల్లో అనుసంధానించాల్సి ఉంటుంది. ఈ (ప్రాజెక్టుకు సుమారు 8 ఏళ్ల సమయం పడుతుందని.. అదే సమయంలో (ఫ్రాన్స్‌కు చెల్లింపులు కూడా చేయాల్సివస్తుంది. దీంతోపాటు, విమానంలో స్వదేశీ ఆయుధాలను అనుసంధానం చేయాలని (ఫ్రాన్స్‌ను భారత్ కోరింది. దేశీయంగా తయారుచేసిన అస్త్ర, రుద్రం క్షిపణులను కూడా ఈ విమానాలకు ఇంటి(గేడ్ చేయాలని అభ్యర్థించింది. దీంతోపాటు వాయుసేనకు అవసరమైన 40 (డ్రాప్ ట్యాంక్‌ల కొనుగోలు, స్వల్ప సంఖ్యలో వర్క్‌స్టేషన్ల ఏర్పాటు వంటి అంశాలు కూడా ఈ ఒప్పంద చర్చల్లో (ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఇకపోతే, ఈ డీల్ ధర (ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకోవలసిన రేటుపై ఒప్పందాలపై ఆధారపడి ఉంటుందని తెలుస్తోంది. అంతేకాకుండా భారత వైమానిక దళం కోసం 36 రాఫెల్ యుద్ధ విమానాల కోసం మునుపటి ఒప్పందాన్ని (ప్రాతిపదికగా ఉపయోగించుకుంటుంది.



# పంజాబ్ లో కొత్త పార్టీ



చండీగఢ్: పంజాబ్ లో కొత్త పార్టీ ఏర్పాటు కానుంది. ఖలిస్థాన్ అనుకూల ఎంపీ అమృతపాల్ సింగ్ తం(డి తర్సేమ్ సింగ్ కొత్త పార్టీని పెట్టనున్నారు. పంజాబ్‌లోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరగనున్న తరుణంలో తర్సేమ్ సింగ్ కొత్త పార్టీ (ప్రకటన చేశారు. పార్టీ పేరు, ఇతర వివరాలను ఇంకా వెల్లడించలేదు. అమృత్‌సర్‌లోని గోల్డెన్ టెంపుల్‌లో (ప్రార్థనల అనంతరం పార్టీ (ప్రకటన చేస్తారని ఆయన పేర్కొన్నారు. పార్టీ అందరి సంక్షేమం కోసం పాటుపడుతుందని, మనస్‌కీ జాత్ సభయ్ ఏకే పెచన్‌బో (మానవజాతి సమానత్వం) సూత్రాన్ని పాటిస్తామని చెప్పారు. పార్టీ పేరు ఏమిటని అడగ్గా, ''సంగత్'' (సిక్కు సంఘం)ని సం(ప్రదించిన తర్వాతే సంస్థ పేరు మరియు రాజ్యాంగానికి సంబంధించి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. పార్టీని స్థాపించడానికి గల కారణాల గురించి అడిగిన (ప్రశ్నకు, పంజాబ్‌లో రాజకీయ పరిస్థితులు ''చాలా దారుణంగా'' ఉన్నాయని తార్సేమ్ సింగ్ అన్నారు. పంజాబ్‌లోని ఖాదూర్ సాహిబ్ పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన ఎంపీ అమృతపాల్ సింగ్ (ప్రస్తుతం జాతీయ భ(ద్రతా చట్టం కింద అస్సాంలోని ది(బ్రూగఢ్ జైలులో ఉన్నారు.

# నస్రల్లా మృతదేహం స్వాధీనం.. చెక్కు చెదరని శరీరం!

ఇజ్రాయెల్ దాడిలో మరణించిన హిజ్బుల్లా చీఫ్ హసన్ న(స్రల్లా మృతదేహం లభ్యమైంది. లెబనాన్ రాజధాని బీరూట్‌లో దాడి జరిగిన (ప్రదేశం నుంచే లెబనాన్ భద్రతా బలగాలు న(స్రల్లా మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నాయి.అయితే హసన్ శరీరంపై ఎలాంటి గాయాలూ లేవని తెలుస్తోంది. భారీ శబ్దంతో పేలుడు సంభవించిన కారణంగానే ఆయన (ప్రాణాలు కోల్పోయినట్టు అనుమానిస్తున్నారు. హసన్ ఎలా చంపబడ్డాడు, అంత్య(క్రియలు ఎప్పుడు జరుగుతాయనే విషయాన్ని లెబనాన్ అధికారులు వెల్లడించలేదు. కాగా, హిజ్బొల్లా స్థావరాలే లక్ష్యంగా దక్షిణ బీరూట్‌లో శు(క్రవారం ఇజ్రాయెల్ దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లోనే న(స్రల్లా మృతి చెందారు. దీనిని హిజ్బుల్లా సైతం ధ్రువీకరించింది. ఈ నేపథ్యంలోనే ఆయన మృతదేహాన్ని గుర్తించారు. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) కొన్ని రోజులుగా లెబనాన్‌పై దాడులను తీవ్రతరం చేసింది.

ఇజ్రాయెల్‌లో పౌరులపై దాడికి ప్లాన్ చేస్తున్న ఉగ్రవాద సంస్థ హిజ్బుల్లాను అంతం చేయడమే లక్ష్యంగా ఈ దాడులు జరుగుతున్నాయని (ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తెలిపారు. ఆదివారం సైతం లెబనాన్‌లోని ఐన్ నగరంపై వైమానిక దాడి చేసింది. ఇందులో 11 మంది చనిపోయినట్టు స్థానిక కథనాలు వెల్లడించాయి. అంతేగాక ఈ దాడుల్లో మరొక హిజ్బుల్లా కీలక నేత నబిల్ కౌక్ కూడా హతమైనట్టు ఐడీఎఫ్ తెలిపింది. కౌక్ 1995 నుంచి దక్షిణ లెబనాన్‌లో హిజ్బుల్లా సైనిక కమాండర్‌గా పనిచేస్తున్నాడని పేర్కొంది. అయితే దీనిపై హిజ్బుల్లా స్పందించలేదు.



# మళ్లీ సమ్మె చేస్తాం: జూనియర్ డాక్టర్లు

పశ్చిమ బెంగాల్: కొన్ని రోజుల (క్రితం నార్త్ 24 పరగణాస్‌లోని సాగూర్ దత్తా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ (%వీజ౦%)లో వైద్యులు మరియు వైద్య సిబ్బందిపై దాడి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్‌లోని (ప్రభుత్వ ఆసుప(త్రులలోని వేలాది మంది జూనియర్ డాక్టర్లు మళ్లీ సమ్మె చేస్తామని హెచ్చరించారు. సోమవారం (సెప్టెంబర్ 30, 2024) జరగనున్న సు(ప్రీంకోర్టు విచారణ కోసం తాము ఎదురుచూస్తున్నామని, పరిస్థితి మెరుగుపడకపోతే సమ్మెకు దిగుతామని పశ్చిమ బెంగాల్ జూనియర్ డాక్టర్స్ (ఫ్రంట్ (ప్రతినిధులు తెలిపారు. ''మేము (ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలనుకుంటున్నాము. పరిస్థితి మారకపోతే, సోమవారం సాయం(త్రం నుండి సమ్మెను మళ్లీ (ప్రారంభిస్తాము ''అని ఒక (ప్రతినిధి చెప్పారు. మహిళా రెసిడెంట్ డాక్టర్‌పై అత్యాచారం వ్యతిరేకంగా నిరసన తెలిపిన వైద్యులను తిరిగి విధుల్లోకి తీసుకురావాలని రాష్ట్ర (ప్రభుత్వం పలు దఫాలుగా చర్చలు జరిపింది. జూనియర్ డాక్టర్లకు (ప్రభుత్వ అధికారులు ఇచ్చిన హామీలు నెరవేరకపోవడంతో.. సెప్టెంబరు 28న జూనియర్ డాక్టర్లు పశ్చిమ బెంగాల్ చీఫ్ సె(క్రటరీ మనోజ్ పంత్‌కు ఇమెయిల్ పంపారు. రాష్ట్ర (ప్రభుత్వం ''ఇంకా నెరవేర్చాల్సిన'' డిమాండ్‌లను పునరుద్ఘాటించారు. రెండు పేజీల లేఖలో, పశ్చిమ బెంగాల్ జూనియర్ డాక్టర్ల ఫోరమ్ (ప్రతినిధులు సెప్టెంబర్ 18న రాష్ట్ర సచివాలయంలో జరిగిన తమ సమావేశాన్ని (ప్రస్తావించారు. పంత్ తమ డిమాండ్లకు సాధనకు హామీ ఇచ్చారని చెప్పారు. కాని ఇప్పటికీ నెరవేరలేదని పేర్కొన్నారు.

# నేపాల్ లో వరద బీభత్సం ..

ఖాట్మండూ: నేపాల్‌లో వర్షాలు, వరదలు బీభత్సం సృష్టించాయి. కుండపోతగా కురిసిన వర్షాలకు కొండచరియలు విరిగిపడడం, వాగులు వంకలు పొంగి పొర్లడంతో ఇప్పటివరకు 148 మంది చనిపోయారు. 59 మంది గల్లంతయ్యారు. పదకొండు జల విద్యుత్ (ప్రాజెక్టులు దెబ్బతినిపోయాయి. విద్యుత్ (ప్రాజెక్టులకు జరిగిన నష్టం 245 కోట్ల దాకా ఉంటుందని (ప్రాథమిక అంచనా. ఇది కాకుండా ఆస్తినష్టం కూడా పెద్దయెత్తున ఉన్నట్లు నేపాల్ విద్యుత్ శాఖ మంత్రి దీపక్ ఖద్కా తెలిపారు.కొండచరియలు విరిగి పడడం వల్ల పలు చోట్ల రాకపోకలకు తీవ్ర అంతరాయమేర్పడింది. పలు బస్సులు మట్టి పెళ్లల కింద చిక్కుకుపోయాయి. 3,660 మందిని ఆర్మీ, నేపాలీ సాయుధ దళాలు, పోలీసులు రక్షించినట్లు అధికారులు తెలిపారు. ఒక్క ఖాట్మండూ వ్యాలీలోనే 73 మంది మరణించారు. కోషి రాష్ట్రంలో 17 మంది, బాగ్‌మతి (ప్రావిన్స్‌లో 56 మంది చనిపోయారు. వరద ధాటికి పలు చోట్ల ఇళ్లు ధ్వంసమయ్యాయని, దాదాపు 1200 ఇళ్లు వరద నీటిలో మునిగాయని తెలిపారు..నేపాల్‌లో వచ్చిన ఆకస్మిక వరదలు బీహార్‌ను కూడా తాకే (ప్రమాదముందని అధికారులు తెలిపారు.

# బీరుట్ పై బాంబులతో విరుచుకుపడిన ఇజ్రాయిల్

బీరుట్ : లెబనాన్ రాజధాని బీరుట్ నగరంపై ఇజ్రాయిల్ బాంబుల వర్షంతో విరుచుకుపడింది. బీరుట్, లెబనాన్ ఇతర (ప్రాంతాలపై 24 గంటల్లో 216 వైమానిక దాడులు చేసింది. లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ (ప్రకారం, ఆదివారం ఇజ్రాయిల్ దాడి కారణంగా 105 మంది మరణించగా, 359 మంది గాయపడ్డారు. బీరుట్ పై ఇజ్రాయిల్ దాడి చేయడం ఇదే తొలిసారి. ఒక సంవత్సరంలో గాజాలో అర మిలియన్ల మందిని, లెబనాన్‌లో 1640 మందిని చంపినప్పటికీ ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపలేదు. హిజ్బుల్లా చీఫ్ హసన్ న(స్రల్లా హతమైన తర్వాత, సెం(ట్రల్ కౌన్సిల్ డిప్యూటీ హెడ్ నబిల్ కౌక్ కూడా వైమానిక దాడిలో మరణించారు. న(స్రల్లాతో పాటు తన సీనియర్ కమాండర్లలో ఒకరైన అలీ కరాకీ కూడా చంపబడ్డారని హిజ్బుల్లా ధృవీకరించింది. మరోవైపు ఆదివారం యెమెన్‌పై ఇజ్రాయిల్ దాడి చేసింది. యుద్ధ విమానాలు హొడెయిడా ఓడరేవు మరియు సమీపంలోని పవర్ ప్లాంట్‌పై దాడి చేశాయి. హౌతీ సైనిక స్థావరాలపై దాడి జరిగిందని, ఇజ్రాయిల్ చేరుకోలేని (ప్రదేశం లేదని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గాలంట్ అన్నారు.1980ల నుండి హిజ్బుల్లాకు నాయకత్వం వహించిన నబిల్ కౌక్, 2006లో ఇజ్రాయిల్‌తో జరిగిన యుద్ధంలో హిజ్బుల్లా యొక్క దక్షిణ (ప్రాంతీయ కమాండర్‌గా ఉన్నారు. ఇజ్రాయిల్ చేత చంపబడిన ఏడవ అగ్ర నాయకుడు కౌక్. న(స్రల్లా హత్య చరిత్రలో ఒక మలుపు అని, ఇజ్రాయిల్‌కు ఒక ముఖ్యమైన విజయంగా ఇజ్రాయిల్ (ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు. గాజా దాడిని నిలిపివేయాలని, బందీలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఇజ్రాయెల్‌లో భారీ నిరసనలు కొనసాగుతున్నప్పుడు దాడి లెబనాన్‌కు విస్తరిస్తున్నారు. (ప్రభుత్వ వ్యతిరేకతను దారి మళ్లించి అధికారాన్ని నిలబెట్టుకోవడమే లక్ష్యంగా ఈ దాడులు జరుగుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఇజ్రాయిరింత సైన్యాన్ని లెబనీస్ సరిహద్దులో మోహరించింది. ట్యాంకులు, సాయుధ వాహనాలు సరిహద్దు వైపు కదులుతున్నాయి.

# బీరుట్ లోని నివాస ప్రాంతాల్లో ఇజ్రాయెల్ డ్రోన్ దాడి..

లెబనాన్ పై ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగిస్తోంది. లెబనాన్ రాజధాని బీరూట్ లోని నివాస (ప్రాంతాలపై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (డ్రోన్ దాడికి పాల్పడ్డాయి. ఈ దాడిలో నలుగురు మృతి చెందగా, పలువురు గాయపడినట్లు తెలుస్తోంది. శివారు (ప్రాంతాలే కాకుండా, ఆదివారం సాయం(త్రం నుంచి బీరుట్ సిటీలో కూడా దాడులు జరుగుతున్నాయి. బీరూట్‌లోని కోలా (ప్రాంతంలోని భవనంపై జరిగిన దాడిలో పలువురు చనిపోయారు. హిజ్ బొల్లా నాయకులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. నగర పరిధిలో ఇటువంటి దాడి జరగడం ఇదే మొదటిది. ఆదివారం రా(త్రి బెకా లోయలోని డజన్ల కొద్దీ హిజ్ బొల్లా స్థానాలపై దాడి చేశామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ తెలిపింది. 2 గంటల్లోనే యుద్ధ విమానాలు లెబనాన్‌లోని బెకా వ్యాలీలో డజన్ల కొద్దీ హిజ్ బొల్లా స్థానాలను లక్ష్యంగా చేసుకున్నాయని ఐడీఎఫ్ వెల్లడించింది. దాడి చేసిన లక్ష్యాలలో రాకెట్ లాంచర్లు, హిజ్బుల్లా ఆయుధాలు నిల్వ చేసిన భవనాలు ఉన్నాయి. ఇజ్రాయెల్‌పై తీవ్రవాద కార్యకలాపాలకు హిజ్బుల్లా ఉపయోగిస్తున్న దక్షిణ లెబనాన్‌లోని ఇతర లక్ష్యాలపై కూడా ఐడీఎఫ్ దాడి చేసింది. కొంతకాలం (క్రితం లెబనాన్ నుండి డిఫెన్స్ ఇజ్రాయెల్ భూభాగంలోకి (ప్రవేశించిన అనుమానాస్పద వైమానిక దాడులను ఎయిర్ ఫైటర్ జెట్‌లు విజయవంతంగా అడ్డుకున్నాయని ఐడీఎఫ్ తెలిపింది. ఉత్తర సరిహద్దు పట్టణం రామోట్ నఫ్తాలీ (ప్రాంతంలో క్షిపణి ఇంటర్‌సెప్టర్ల నుండి పడిపోతున్న శకలాలు రాకెట్ సైరన్‌లను యాక్టివేట్ చేశాయని ఐడీఎఫ్ తెలిపింది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794